19th ANNIVERSARY YEAR

నేటిధాత్రి

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

Scan QR to hear and read this news in our Natidhatri

Tuesday 26-03-2024 Vol: 19 Issue: 303 Pages :12 Rs 6.00







**Episode - 1**





# No Justice To Women In Police Stations

## Is it Business With The Tear Drops Of GIRLS?

## Not Caring The Instructions Of CM Reventh Reddy







Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


- Why a male C.I. is present in women police station?
- Women victims express fear about that C.I.
- His support to culprits is the main reason
- Girl parents have been facing humiliation
- During Assembly elections that CI attached to IG office
- Why he has not transferred to other police station?
- What is the reason behind his reposting in the same station?
- Who is behind the CI re-entry into this station

## In These Circumastances Chief Minster Reventh Reddy Must Have A look On Such Police Stations.

You are telling about number of reforms brought in police stations. But can we call posting of men S.Is and C.Is in women police stations as reforms? Chief Minister shall review this situation. Don't treat it as small issue. There are allegations that lakhs of rupees have been spending for getting postings women police station. Congress Government assured that there will not be any willing letters. Then how male C.I.s has been posted in women police stations? Why women officers have been working at traffic places? Concerned ministers must look how the victims are facing serious problems in women police stations. This government is giving free bus travel facility to women. First of all give genuine justice to women victims in police stations. Chief Minister shall take steps for total reform of police stations. Give confidence in women to come to police stations to file a complaint against the injustice caused to them. Girls won't tell total truth to their parents. Then how can they tell the whole thing to a male police officer? The Chief Minister shall take relevant steps to rectify this problem.

**For example in our country there are number of acts are in force for the protection of women. When a women victim enters a police station, instead of receiving justice if she faces humiliation, where they can go and whom they can approach? After completing higher studies, facing tougher competitive examinations after successful selection, undergoes rigorous training finally they will be posted in respective police stations. Such educated police officers with full knowledge about society, indulging activities of injustice never give radiance to their profession.**

**HYDERABAD,NETIDHATHRI:**



It is general belief that, justice causes to victims of humiliation or atrocities. It is the primary responsibility of police to retain such reputation. Police system shall act against the injustice, anarchy, violence and other destruction activities. Such police himself indulges in such humiliation acts then who will protect the victims in the society. Police system acts as protector for the society. When compare with normal society, the police society looks different. Police means strength, assurance and indication of self confidence. In such police system if some act as parasitic warms and damaging the reputation of the entire system, then not only common man, important personalities also thinks one or two times before going to police station. Common people always remain in fear of police station. Here these words are not totally against the police system. At the same time it is not an advice to common people not to enter the threshold of police station. Really speaking

2



Episode - 1








# No Justice To Women In Police Stations



## Is it Business With The Tear Drops Of GIRLS?

## Not Caring The Instructions Of CM Reventh Reddy





**In These Circumastances Chief Minster Reventh Reddy Must Have A look On Such Police Stations.**



**Chief Editor**
**Katta Raghavendra Rao**
**9063524196, 9908658888**

- **Why a male C.I. is present in women police station?**
- **Women victims express fear about that C.I.**
- **His support to culprits is the main reason**
- **Girl parents have been facing humiliation**
- **During Assembly elections that CI attached to IG office**
- **Why he has not transferred to other police station?**
- **What is the reason behind his reposting in the same station?**
- **Who is behind the CI re-entry into this station**

**For example in our country there are number of acts are in force for the protection of women. When a women victim enters a police station, instead of receiving justice if she faces humiliation, where they can go and whom they can approach? After completing higher studies, facing tougher competitive examinations after successful selection, undergoes rigorous training finally they will be posted in respective police stations. Such educated police officers with full knowledge about society, indulging activities of injustice never give radiance to their profession.**

HYDERABAD,NETIDHATHRI:

It is general belief that, justice causes to victims of humiliation or atrocities. It is the primary responsibility of police to retain such reputation. Police system shall act against the injustice, anarchy, violence and other destruction activities. Such police himself indulges in such humiliation acts then who will protect the victims in the society. Police system acts as protector for the society. When compare with normal society, the police society looks different. Police means strength, assurance and indication of self confidence. In such police system if some act as parasitic warms and damaging the reputation of the entire system, then not only common man, important personalities also thinks one or two times before going to police station. Common people always remain in fear of police station. Here these words are not totally against the police system. At the same time it is not an advice to common people not to enter the threshold of police station. Really speaking this fear among people is not new. It has been continuing since decades. When police stand in favour of victims and justice then automatically they will gain the reputation and honour among the common people. Unfortunately in most of the cases victims remain victims with not receiving proper justice.

### What has happened?

That is one police station in the state of Telangana. One day one educated young woman came to that station asking for justice. Instead of consoling for the injustice caused to her, the police who were on duty treated her with his humiliating words is nothing but victimising the victim. Really she came from honourable and well educated family. Her father made her to marry with another education person. Unfortunately within days after getting marriage she began to suffer with domestic violence. She faced all type of humiliation and violence for two months. Finally, she lost her patience and told to her mother about the atrocities facing in her husband's house. Both mother and father fell in deep grief after heard about the problems of their daughter has been facing. Her father filed a complaint in police station but in vain. Instead he faced humiliation in the form of pressure to come to settlements with those culprits. The main police officer, who is responsible for doing proper justice to her, subjected her parents to come to settlement with the father and mother of that husband. Is it reasonable for a police reluctant to register the complaint given by a woman, who came to police station for justice? Concerned police officer behaved in favour of culprits and asked the victim to come to terms with her opponents is not at all acceptable. When police does not respond in positive towards victim, than what purpose these women police stations working? Can we say this as humanitarian nature of police? It is unfortunate that treating the culprits with great respect in the police station. Can the presence of such Circle Inspectors do any justice for women? The CI who had attached to IG office shall be transferred to another police station. How this CI re posted in the same police station? How the higher officials reposted this CI in the same police station that has been facing number of allegations? Especially the women who experienced humiliation in the hands of this CI is raising this question.

### Why this men CIs in women police stations?

When men CIs and Sis are being posted, what is the reason behind in establishing women police stations? Without monitoring of IPS officer how a C.I. can take up the case related to family problem? Nobody knows that how many women returning back without complaining against their problems in such police stations. There were instances of overpower the woman who came to police station to complain against her husband atrocities. Previous government appointed hundred of women police officers along with male officers. Now we can see large number of women S.I.s and C.I.s have been working at traffic signals and Men S.Is and C.Is are doing their duties in women police stations. Every women police station must comprise with only women officers. If total women officers present then there is a possibility of happening of injustice to men. In such cases government may post men S.I.s in those police stations. A woman can't tell injustice caused her in detail in front of male S.I, but she can tell to woman S.I. Even if S.I. age is equivalent to her father then she can tell some details. Such age officers have some possibilities to speak with some respect with women. If young men S.Is and C.I.s posted in such women police stations how can you expect justice occurs to women?

Scan QR to hear and read this news in our Natidhatri

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

| మంగళవారం | 26-03-2024 | సంపుటి : 19 | సంచిక : 302 | పేజీలు : 12 | రూ॥ 6.00 |
|---|---|---|---|---|---|

19th ANNIVERSARY YEAR
www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive




## ఎపిసోడ్-1





# ఆడపిల్లల కన్నీళ్లతో
# ఖాకీ వ్యాపారం..!




## మహిళా పోలీస్ స్టేషనులో మగ సీఐ వికృతరూపం

## ముఖ్యమంత్రి "రేవంత్‌రెడ్డి" ఆదేశాలు కూడా "బేఖాతర్"

### ఆ స్టేషనులో అడుగడుగునా ఆడపిల్లలకు అన్యాయం





## సీఎం రేవంత్ రెడ్డి గారు ఒక్కసారి మహిళా పోలీస్ స్టేషన్ల నిర్వహణపై దృష్టి పెట్టండి


గతంలో పోలీసు వ్యవస్థలో అనేక సంస్కరణల తెచ్చామని గొప్పలు చెప్పుకున్నారు. మహిళా పోలీసు స్టేషన్లలో మగ సిఐలను నియమించారు. అలాంటి వ్యవస్థ ను చూసిన తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నారు. ప్రజా పరిపాలన వచ్చింది. మీరు ఓసారి సమస్యలపై రివ్యూ చేయండి. ఇది చిన్న సమస్య కాదు. చాలా పెద్ద సమస్య. అన్నింటికంటే ప్రధానమైన సమస్య. మహిళా పోలీసు స్టేషన్లు పెట్టి చేతులు దులుపుకుంటే సరిపోదు. మగ సిఐలకు పోస్టింగ్ లతో ఎలాంటి ప్రయోజనం జరగదు. ప్రతి మహిళా పోలీసు స్టేషనులో మహిళా అధికారులే వుండాలి. అప్పుడే న్యాయం జరుగుతుంది. మహిళా పోలీసు స్టేషన్లలో పోస్టింగ్ ల కోసం ఎస్సై, సిఐలు లక్షలు వెచ్చిస్తున్నారన్నది బహిరంగ రహస్యమే. అసలు మా ప్రభుత్వంలో విల్లింగ్ లెటర్లు వుండవన్నారు. మహిళా పోలీసు స్టేషన్లకు మగ సిఐలు ఎందుకు వుంటున్నారు? మహిళా పోలీసు అధికారులు ట్రాఫిక్ విభాగాలలో విధులెందుకు చేస్తున్నారు. మహిళా పోలీసు స్టేషన్లలో బాధితులు ఎలా నరకం అనుభవిస్తున్నారో తెలుసుకోండి. ఎందుకంటే మహిళల కోసం ఉచిత బస్సు సదుపాయాలు అమలు చేస్తున్నారు. ఇటీవలే మహిళా దినోత్సవం రోజున ప్రతి మహిళను కోటీశ్వరులను చేస్తామన్నారు. అదే విధంగా బాధిత మహిళలకు న్యాయం జరిగేలా చూడండి. పోలీసు వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టండి. మీ పాలనలో మహిళలకు న్యాయం జరిగిందని చరిత్ర చెప్పుకునేలా తీర్చిదిద్దండి. బాధితులు మహిళ పోలీసు స్టేషనుకు ధైర్యంగా వచ్చేలా చేయండి. తమ సమస్యలను కన్న తల్లిదండ్రుల దగ్గరే అమ్మాయిలు చెప్పుకోలేరు.

**అలాంటిది మగ పోలీసుల ముందు వారి బాధలు ఎలా చెప్పుకుంటారో ఆలోచించండి. ప్లీజ్.**



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- ఆ "సీఐ" చూపించే "అమానుషం"..
- తల్లిదండ్రులకు శాపం.
- బాధిత మహిళలకు ఆ సీఐ అంటేనే భయం.
- మృగాలకు ఆ సిఐ సహకారం.
- తాను చెప్పినట్లు వింటేనే న్యాయం.
- కేసు నమోదు చేయమంటే కనికరం లేని కర్కశం.
- బాధితులకే సీఐ బెదిరింపులు... వేధింపులు
- తప్పు చేసిన వారికి స్టేషనులో గౌరవాలు.
- ఆడపిల్లల తల్లిదండ్రులకు మిగులుతున్న అవమానాలు.
- కనికరం లేని మగ సీఐతో స్టేషనులో ఆడపిల్లలకు వేధింపులు.
- శాసనసభ ఎన్నికలలో ఆ సీఐని ఐజికి అటాచ్ చేశారు.
- తర్వాత మరో స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలి.
- మళ్ళీ అదే స్టేషను ఎలా ఇచ్చారు?
- ఎవరి విల్లింగ్ మీద సీఐ వచ్చారు?
- ప్రతీ వారికి తొలి ప్రభుత్వ గడప పోలీసు స్టేషన్.





12లో

19th ANNIVERSARY YEAR

www.netidhatri.com
నేటిధాత్రి
Webportal You Tube

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్


నిఖార్సయిన వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES


## కొత్తూరులో భారీగా ఆల్ఫాజోలం పట్టివేత

**రంగారెడ్డి, నేటిధాత్రి:**
రంగారెడ్డి జిల్లా కొత్తూరులో భారీగా ఆల్ఫాజోలం పట్టుబడింది. కొత్తూరులో ఆల్ఫాజోలం తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి కిలో ఆల్ఫాజోలం స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.15 లక్షలు ఉంటుందని చెప్పారు. ముఠాలో ముగ్గురిని పట్టుకున్నామని, మరొకరు తప్పించుకున్నారని అధికారులు వెల్లడించారు. మూడు ఫోన్లు, కారును సీజ్ చేశామని చెప్పారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా, అనిల్ గౌడ్ అనే వ్యక్తి ఏడాది క్రితం సుధాకర్, శరత్‌బాబులతో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేశాడని ప్రాథమిక విచారణలో తేలింది. అంతా కలిసి నాగర్ కర్నూలుకు చెందిన నర్సింహులు అనే వ్యక్తి నుంచి ఆల్ఫాజోలం సేకరిస్తున్నారని తెలిసింది. దానిని చుట్టుపక్కల జిల్లాల్లోని కల్లు దుకాణాలకు అమ్ముతున్నట్లు వెల్లడైంది. పట్టుబడిన కిలో ఆల్ఫాజోలం సుమారు 6 లక్షల లీటర్ల కల్లులో కలపడానికి సరిపోతుందని అధికారులు పేర్కొన్నారు.

మంగళవారం | 26-03-2024 | సంపుటి : 19 | సంచిక : 303 | పేజీలు : 12 | రూ॥ 6.00

### హెూలీ సందర్భంగా మనవడితో కలిసి సరదాగా
## హెూలీ సంబరాల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, నేటిధాత్రి:**
హెూలీ అనేది సంస్కృత పదం. వసంత కాలంలో వచ్చే ఈ పండుగను ఇండియా, నేపాల్, బంగ్లాదేశ్‌లో ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకుంటారు.

# నీళ్లు లేక అల్లాడుతున్న రైతాంగం



## రైతు సమస్యలు తీర్చడంలో ఘోరంగా విఫలం
## బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. మాజీ మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, పెద్ది సుదర్శన్ రెడ్డిలతో క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లినట్లు తెలిపారు. లక్ష్మీభాయి తండాకు వెళ్లినప్పుడు రైతుల కళ్లల్లో కన్నీళ్లు, ఆవేదన తాము ప్రత్యక్షంగా చూశామన్నారు. ఒకరైతు సత్తెమ్మ పొలంలోకి వెళ్లి చూడగా 4 బోర్లు వేస్తే చుక్క నీరు పడలేదు. బావుల పూడిక తీసేందుకు క్రేన్లను అద్దెకు తీసుకుంటున్నారు. దాదాపు రూ.4 లక్షల రూపాయాలు అప్పు అయిందని, తమ దృష్టికి వచ్చిందన్నారు. లక్ష్మి అనే రైతు 6 బోర్లు, జంకు 9 బోర్లు, శివశంకర్ 6 బోర్లు, విజయ 4 బోర్లు వేసినా నీళ్లు సరిగా రాక.. మరోవైపు ప్రభుత్వం నీళు ఇచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీష్ రావు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, గత 10 ఏళ్లలో తమకు ఇలాం టి పరిస్థితి తొలిసారి వచ్చిందని తండా వాసులు చెప్పినట్లు గుర్తుచేశారు. హరీష్ రావు




మాట్లాడుతూ.. 'కేవలం 3 నెలల కాంగ్రెస్ పాలన చూస్తే, ప్రజా సమస్యలు వీరికి పట్టవని తేలిపోయింది. కాంగ్రెస్ పాలనలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం. కానీ ప్రజల దృష్టి మరల్చేందుకు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ నీటి నిర్వహణ లేక, రైతు బంధు రాకపోవడం, కరెంట్ ఎప్పుడు వస్తదో ఎప్పుడు రాదో తెల్వక రైతులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. నీళ్లు లేక పంటలు ఎండపోవడం, వడగళ్ల వాన, అకాల వర్షాలతో మొత్తం 20 లక్షల ఎకరాలకు పైగా పంటలకు నష్టం వాటిల్లింది. రైతులను కలిసిన మంత్రి ఉన్నాడా. లేక రైతులకు ప్రభుత్వం ఉందని అధికారులను పంపించి అయినా భరోసా కల్పించారా అని ప్రశ్నించారు. గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఒక్కరైతు కూడా బోర్లు వేయలేదు. కానీ కాంగ్రెస్ వంద రోజుల పాలనలో బోర్లు వేసి అప్పులై ఆత్మహత్యలు, కొత్త మోటార్లు కొనుక్కోవడం, క్రేన్లు తీసుకొచ్చి ఖర్చు చేయడం చూస్తున్నాం. డబ్బులు చెల్లించాలని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు పంపిస్తోందని' ఓ వీడియోను సైతం ప్రదర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తమకు సంబంధం లేదని అధికారులు చెప్పినట్లుగా ఉన్న వీడియోను హరీష్ రావు మీడియా ఎదుట ప్రదర్శించారు. రంగారెడ్డిలో అప్పులు కడతారా, లేక కేసులు పెట్టాలా అని బ్యాంకు అధికారులు ప్రజల్ని, రైతుల్ని వేధిస్తున్నారు. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి సూచనలు ఇవ్వకపోవడమే కారణమని చెప్పారు. రైతుల కోసం మేనిఫెస్టోలో పేర్కొన్న ఏ హామీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. 2 లక్షల రుణమాఫీ మోసం, రైతులకు, కౌలు రైతులకు ఏకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12000, వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ పెద్ద దగా అని హరీష్ రావు మండిపడ్డారు.

## పార్లమెంట్‌కు మాజీ సీఎం కిరణ్ కుమార్

- మాజీ బీజేపీ అధ్యక్షుడు సోముకు దక్కని ఊరట
- వరంగల్ స్థానంలో సీటు సంపాదించిన ఆరూరి


**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఐదో జాబితాను బీజేపీ అధిష్టానం ఆదివారం రాత్రి విడుదల చేసిన జాబితాలో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి చోటు దక్కింది. రాజంపేట నుంచి ఆయన పోటీ చేస్తారు. అలాగే బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి రాజమహేంద్రవరం నుంచి పోటీ పడతారు. ఇక్కడి నుంచి సీటు ఆశించిన మాజీ పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు నిరాశే మిగిలింది. ఏపీలో టీడీపీ, జనసేనతో పొత్తులో భాగంగా బీజేపీకి 6 లోక్ సభ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించారు. ఈ క్రమంలో రాష్ట్రం నుంచి పోటీ చేసే ఎంపీ అభ్యర్థులను ప్రకటించింది. తెలంగాణలోని రెండు ఎంపీ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. రాజమహేంద్రవరం – పురంధేశ్వరి, అనకాపల్లి – సీఎం రమేశ్, అరకు – కొత్తపల్లి గీత, రాజంపేట – కిరణ్ కుమార్ రెడ్డి, తిరుపతి (ఎస్సీ) – వరప్రసాద్, నరసాపురం – శ్రీనివాస్ వర్మకు కేటాయించారు. తెలంగాణలో 2 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. వరంగల్ (ఎస్సీ) స్థానానికి ఆరూరి రమేష్,ఖమ్మం నుంచి తాండ్ర వినోద్ రావుకు టికెట్లు కేటాయించారు.ఎట్టకేలకు ఆరూరి రమేశ్ సీటు దక్కించుకున్నారు. కమ్మంలో జలగం ప్రసాదరావు టిక్కెట్ ఆశించారు. మరోవైపు నామా నాగేశ్వర రావు పార్టీలో చేరుతారని, ఆయనకు టిక్కెట్ కేటాయిస్తారని భావించారు.

## హైదరాబాద్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్

### 17 స్థానాలకు బీఆర్ఎస్ ఎంపిక పూర్తి

**హైదరాబాద్, నేటిధాత్రి:**
లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అన్ని పార్టీల కన్నా ముందే ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటికే 16 స్థానాలకు అభ్యర్థులను ఖరాలు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తాజాగా హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి కూడా అభ్యర్థిని ఖారారు చేశారు. హైదరాబాద్ నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినథులను చర్చించిన తర్వాత కేసీఆర్ ఈ మేరకు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్నికల్లోనైనా, పార్టీ నిర్మాణంలోనైనా సామాజిక సమతూకం పాటించేది బీఆర్ఎస్ పార్టీయేనని మరోసారి నిరూపితమైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ అన్ని వర్గాలకు అవకాశం కల్పించారు. బీసీలకు 6 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించారు. బీసీల్లోనూ మున్నూరుకాపులకు రెండు (జహీరాబాద్, నిజామాబాద్) పార్లమెంట్ స్థానాలు కేటాయించగా, చేవెళ్ల స్థానాన్ని ముదిరాజ్‌లకు, సికింద్రాబాద్‌ను గౌడ సామాజికవర్గానికి, భువనగిరి, హైదరాబాద్ స్థానాలను యాదవులకు కేటాయించారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, మల్కాజిగిరి స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించారు. వెలమ, కమ్మ సామాజిక వర్గానికి ఒక్కో సీటును కేటాయించారు. రిజర్వ్ స్థానాల్లోనూ సమాన అవకాశాలు కల్పించారు. ఎస్టీల్లో ఆదివాసీ, మైదాన గిరిజనులకు సమానంగా సీట్లు ఇచ్చారు. ఆదిలాబాద్ స్థానాన్ని ఆదివాసీ గోండు గిరిజనులకు కేటాయించగా, మహబూబాబాద్ స్థానాన్ని మైదాన ప్రాంత గిరిజన లంబాడా గిరిజనులకు కేటాయించటం విశేషం. ఎస్సీ నియోజకవర్గాల్లో రెండు స్థానాలను మాదిగ (నాగర్‌కర్నూల్, వరంగల్)లకు, పెద్దపల్లి లోక్‌సభ స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయించారు.





బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థుల జాబితాలో ఆదిలాబాద్– ఆత్రం సక్కు,మల్కాజిగిరి– రాగిడి లక్ష్మారెడ్డి,ఖమ్మం–నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్– మాలోత్ కవిత,కరీంనగర్– బోయినపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి– కొప్పుల ఈశ్వర్, మహబూబ్‌నగర్– మన్నె శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల– కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్– కడియం కావ్య, జహీరాబాద్– గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్– బాజిరెడ్డి గోవర్ధన్, సికింద్రాబాద్– పద్మారావుగౌడ్, నాగర్‌కర్నూల్– ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, భువనగిరి– క్యామ మల్లేశ్, నల్లగొండ– కంచర్ల కృష్ణారెడ్డి మెదక్– వెంకట్రామిరెడ్డి, హైదరాబాద్– గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లను ఖరారు చేశారు.

## కాంగ్రెస్‌లో అసమ్మతి స్వరం

- పార్టీ నిర్ణయాలపై తప్పుడు ప్రకటనలు
- ఉపేక్షించబోమని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరిక

**హైదరాబాద్, నేటిధాత్రి:**
కాంగ్రెస్ నిర్ణయాలను విమర్శిస్తూ మీడియాకు ఎక్కుతున్న నేతలకు కాంగ్రెస్ గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఇలా విమర్శలకుద ఇగేవారిని ఉపేక్షించబోమని తెలిపింది. ఏదైనా పార్టీ వేదికలపైనే మాట్లాడాలని సూచించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి 3 నెలలు తిరక్కుండానే ఆ పార్టీలో అసమ్మతి రాగాలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల టికెట్లను ప్యారాచుట్ నేతలకు కేటాయించడాన్ని సీనియర్లు తప్పుబడుతున్నారు. మొన్న టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు ఎల్ నిరంజన్ అధిష్టానానికి ఫిర్యాదు చేయగా, నిన్న వీ హనుమంతరావు ఆయనకు గొంతు కలపడంతో ఆ పార్టీలో నివురుగప్పిన నిప్పులా రాజుకుంటున్న అసమ్మతి ఒక్కసారిగా బట్టబయలైంది. దీంతో ముదురుతున్న అసమ్మతిని మొగ్గ దశలోనే తుంచేసేందుకు టీపీసీసీ అప్రమత్తమైంది. అసమ్మతి నేతలు గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్లు పెట్టకుండా కట్టడి చర్యలు చేపట్టింది. తాజాగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఎంత సీనియర్ అయినా చర్యలు తప్పవని హెచ్చరించింది. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించి పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ మీడియాలో ప్రకటనలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీ నిర్ణయాలను అందరూ ఆమోదించాల్సిందేనని స్పష్టం చేశారు. భిన్నాభిప్రాయాలు ఉంటే పార్టీలో అంతర్గంగా తెలియజేయాలన్నారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సీనియర్లపైనా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరొకవైపు ఎంపీ సీట్ల కేటాయింపు, మరోవైపు నామినేటెడ్ పోస్టుల చిచ్చు అధికార కాంగ్రెస్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. దీంతో రాష్ట్రంలో కనీసం 12 లోక్‌సభ సీట్లను గెలుచుకోవాలన్న లక్ష్య సాధనకు పార్టీ శ్రేణులు మనస్ఫూర్తిగా సహకరించవేమోనని పార్టీ పెద్దలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో దశాబ్దం తర్వాత కాంగ్రెస్‌కు అధికారం దక్కడంతో ఇంతకాలం ఆ పార్టీని నమ్ముకున్న నాయకులంతా తమకు మంచి రోజులు వస్తాయని గంపెడాశతో ఎదురు చూశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమకు టికెట్లు లభించకపోయినప్పటికీ కనీసం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే అవకాశమైనా దక్కుతుందని భావించారు. ఇప్పుడు ఆ ఆశలు కూడా ఆవిరైపోవడంతో సీనియర్లకు మింగుడు పడటం లేదు. మొన్నటి దాకా అధికారాన్ని అనుభవించిన నాయకులను అప్పటికప్పుడు కాంగ్రెస్‌లో చేర్చుకుని లోక్‌సభ టికెట్లు ఇవ్వడంపై తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. కొందరు నేతలు బాహాటంగానే అసమ్మతి గళాన్ని విప్పుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వ వైఖరిని తూర్పారబడుతున్నారు. దీంతో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరి ఎంపీ టికెట్లు దక్కించుకున్న అభ్యర్థులు కూడా ఆందోళన చెందుతు న్నారు. తమ విజయానికి పార్టీ క్యాడర్ సహకరిస్తుందా? లేదా? అని అనుమానిస్తున్నారు. ÷రిత్త సరుకును అమ్ముకునేందుకు పాత సరుకును 'క్లియరెన్స్ సేల్' పేరుతో కారుచౌకగా అమ్మడం వ్యాపారులు అనుసరించే చిట్కా. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని టీపీసీసీ సైతం ఇదే విధానాన్ని అనుసరిస్తున్నది. ఖమ్మం ఎంపీ టికెట్‌ను తనకు అనువైన వ్యక్తికి ఇప్పించుకునేందుకు రేణుకా చౌదరిని రాజ్యసభకు పంపిన రేవంత్‌రెడ్డి.. వరంగల్ టికెట్‌ను ఆశించిన సిరిసిల్ల రాజయ్యకు స్టేట్ ÷నాన్స్ కార్పొరేషన్ పదవిని, భువనగిరి టికెట్‌ను ఆశించిన పటేల్ రమేశ్‌రెడ్డికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవిని కట్టబెట్టిన విషయం విధితమే.



నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్‌ను డాక్టర్ మల్లు రవికి కట్టబెట్టాలన్న ఆలోచనతో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌కు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఇంతకాలం ఆయా పదవులపై ఆశలు పెట్టుకున్న నాయకుల్లో అసమ్మతి రాజుకుంటున్నది. నామినేటెడ్ పోస్టుల పందేరం కూడా రేవంత్ మంత్రివర్గ సహచరుల మధ్య అగ్గి రాజేస్తున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నామినేటెడ్ పోస్టులన్నీ మంత్రి శ్రీధర్‌బాబు అనుచరులకే దక్కాయని అదే జిల్లాకు చెందిన మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. పదవులు ఇచ్చే ముందు మాటమాత్రానికైనా సంప్రందించలేదని సన్నిహితుల వద్ద వాపోయినట్టు సమాచారం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మధిరకు ఒక్క కార్పొరేషన్ పదవి కూడా దక్కకపోవడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహంతో రగిలిపోతున్నారని తెలుస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డి విజయంలో కీలకభూమిక పోషించిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి తమ నామినేటెడ్ పోస్టులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ పదవులను స్వీకరిం చేందుకు వారు విముఖతతో ఉన్నట్టు సమాచారం. ఈ అసమ్మతి సెగలన్నీ ఏ క్షణమైనా భగ్గుమనే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## మంచినీటి ట్యాంకు కూలి చిన్నారి మృతి

**నేటిధాత్రి, డెస్క్ :**
నారాయణపేటలో హెూలీ వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. పట్టణంలోని గోపాల్‌పేట వీధిలో ఉన్న ఓ మంచినీటి ట్యాంకు వద్ద చిన్నారులు హెూలీ ఆడుకుంటుండగా అకస్మాత్తుగా అది కూలిపోయింది. దీంతో ట్యాంకు సిమెంట్ ముక్కలు వారిపై పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే వచ్చి చిన్నారులను జిల్లా దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ లక్ష్మీ ప్రణీత (12) అనే చిన్నారి మృతి చెందింది. ప్రణీత అనే చిన్నారికి చెయ్యి వీరుగగా హరిప్రియకు కాలు విరిగింది.కాగా, స్థానికులు ప్రమాదానికి కారణమైన ట్యాంకును పూర్తిగా తొలగించారు.



అయితే సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హోలీ పండగవేళ విషాదం

### స్నానానికి వెళ్లిన నలుగురు గల్లంతు

**ఆసిఫాబాద్, నేటిధాత్రి:**
పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. నదిలో స్నానానికి వెళ్లి నలుగురు యువకులు గల్లంతయ్యారు.. ఈ విషాదకర సంఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి వద్ద సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హోలీ ఆడిన అనంతరం నలుగురు యువకులు వార్దా నదిలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. నలుగురు కూడా మండల కేంద్రంలోని నదిమాబాద్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
26-03-2024 మంగళవారం

# ఆటో యూనియన్ అధ్వర్యంలో హెూలీ సంబరాలు

**ఓదెల పెద్దపల్లి జిల్లా నేటిధాత్రి:**
ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మారుతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు కుల మతాలకు అతీతంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ ఓనర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.



# మార్ఫింగ్ ఫొటోలతో వేధిస్తున్నారా..?

- లోన్‌యాప్‌ల నుంచి బెదిరింపులు, బ్లాక్ మెయిల్
- అందిన కాడికి దోచేసే ప్రయత్నం
- సైబర్‌నేరగాళ్ల ఫోన్ కాల్స్‌కు భయపడొద్దు..
- పోలీసులను సంప్రదించండి



**సిటీబ్యూరో, నేటిధాత్రి:**
నగరానికి చెందిన 29 ఏండ్ల యువకుడు తన అవసరం నిమిత్తం లోన్ యాప్ ద్వారా కొంత రుణం తీసుకొని.. తిరిగి రుణం చెల్లించాడు. అయితే, రుణ యాప్ రికవరీ ఏజెంట్లు ఫోన్‌చేసి.. నీవు ఇంకా రూ. 95,500 చెల్లించాల్సి ఉంది.. అంటూ ఒత్తిడి తెచ్చారు. నేను ఇది వరకే రుణం చెల్లించానంటూ.. ఎంత చెప్పినా వినకుండా నీవు డబ్బు చెల్లించకపోతే నీ ఫొటోలు మీ వాళ్లందరికి పంపించి.. ఇజ్జత్ తీస్తామంటూ బెదిరించారు. నీ ఇష్టం వచ్చింది చేసుకో.. అంటూ బాధితుడు గట్టిగానే బదులిచ్చాడు. ఆ తర్వాత సైబర్‌నేరగాళ్లు బాధితుడి మార్ఫింగ్ ఫొటోలను అతడి సెల్‌ఫోన్‌లో ఉన్న కాంటాక్టు నంబర్లకు పంపించారు. అందులో కుటుంబ సభ్యులు, చుట్టాలు ఉన్న మహిళల ఫోన్ నంబర్లకు ప్రత్యేకంగా ఆ ఫొటోలను పంపించారు. ఈ విషయం తెలుసుకున్న బాధితుడు షాకుకు గురయ్యాడు. అన్నట్లే తన ఇజ్జత్ మొత్తం పోయిందంటూ కుమిలిపోతూ మనస్తాపానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పి.. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది.. ఇది ఒక్కరి సమస్య కాదు.. ప్రతి రోజు సైబర్‌క్రైమ్ ఠాణాలకు ఇలాంటి బాధితులు ఎందరో వస్తున్నారు.

## కాంటాక్ట్స్ ఇచ్చేస్తున్నారు..!

కొందరు అవసరాల కోసం రుణం తీసుకుంటుండగా, మరికొందరు యాప్‌లలో రుణం తీసుకొని ఆ తరువాత కడితే కడుదాం.. లేదంటే లేదు.. అన్న ధోరణితో ఉంటారు. అవసరాల నిమిత్తం తీసుకొని, అప్పు విషయం ఎవరికీ తెలియకుండా ఉండేలా వడ్డీలకు వడ్డీలు చెల్లిస్తూ తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించేందుకు ప్రయత్నిస్తుంటారు. రుణం ఇచ్చే సమయంలోనే మన ఫోన్ కాంటాక్టులన్ని లోన్‌యాప్ నిర్వాహకుల చేతిలోకి వెళ్లిపోతాయి. బాధితుల ఫోన్‌లోని కాంటాక్ట్స్ ఇవ్వకుంటే రుణం ఇచ్చేందుకు యాప్‌లు ఒప్పుకోవు. దీంతో తప్పని సరిగా లోన్‌యాప్ నిర్వాహకులు చెప్పినట్లే నడుచుకోవాల్సి వస్తుంది. అవసరాల కోసం రుణం తీసుకున్న ఇలాంటి వారినే సైబర్‌నేరగాళ్లు ఎక్కువగా టార్గెట్ చేస్తుంటారు. తీసుకున్న రుణానికి రెండు మూడింతలు తిరిగి తీసుకుంటున్నారు. అయినా కూడా వేధింపులు మానకుండా అందిన కాడికి దోచేద్దామనే ఆలోచనతో లోన్ యాప్ రికవరీ ఏజెంట్లు ఉంటారు. ఇందులో కొందరు నేరుగా లోన్ యా ప్‌ల ద్వారా చేస్తుండగా, మరికొందరు లోన్ యాప్‌ల నుంచి రికవరీ ఏజెంట్లు పనిచేస్తున్నారు. బాధితులు వారి చేతికి దొరికారంటే ఎంతవరకైనా వెళ్దామని ఈ లోన్ యాప్‌లకు సంబంధించిన రికవరీ ఏజెంట్లు వ్యవహరిస్తుంటారు. ఏజెంట్లు ఎంత వసూలు చేస్తే వారికి అంత కమీషన్ పెరుగుతూ వస్తుంది. దీంతో వెనుకా ముందు ఆలోచించకుండా బాధితుల వద్ద నుంచి భారీగా డబ్బు వసూలు చేస్తుంటారు. అవసరమైతే బ్లాక్ మెయిలింగ్‌కు కూడా ఏజెంట్లు దిగుతుంటారు.

## కంగారొద్దు..

రుణం తీసుకున్న సమయంలోనే మన ఫోన్‌లోని కాంటాక్టు నంబర్లు సైబర్‌నేరగాళ్ల చేతికి ఇచ్చేస్తున్నాం. సైబర్‌నేరగాళ్లు చేసే బ్లాక్ మెయిలింగ్‌కు భయపడకపోతే, అశ్లీల ఫొటోల అస్త్రం వాడుతారు. ఇంటర్‌నెట్ నుంచి నగ్న ఫొటోలు సేకరించి, ఆ ఫొటోలో వ్యక్తి తలను తొలగించి బాధితుల ఫొటో తలను అతికిస్తారు. దీంతో ఈ మార్ఫింగ్ ఫొటోలను చూడగానే బాధితులు షాక్‌కు గురవుతారు. ఇక్కడే బాధితులు ధైర్యంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఆ ఫొటోలు మార్ఫింగ్‌వనే విషయాన్ని గుర్తించాలంటున్నారు. అలాంటి ఫోన్‌కాల్స్, ఫొటోలను ఎవరైనా పంపిస్తే మీ దగ్గరి వాళ్లకు విషయం చెప్పాలని పోలీసులు సూచిస్తున్నారు. ఇదంతా సైబర్‌నేరగాళ్ల పని అని.. మీ కాంటాక్టులో ఉన్న వాళ్లకు చెప్పాలంటూ పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ఘనంగా హెూలీ సంబరాలు

**చేర్యాల నేటిధాత్రి:**
చేర్యాల పట్టణంలో ఎంత ఉత్సాహంగా పిల్లలు పెద్దలు అంటూ తారతమ్యం లేకుండా కుల మతాలకు అతీతంగా ఎంతో సంబరంగా అందరూ కలిసి హెూలీని జరుపుకున్నారు.



## హెూలీ అనే పదం ఎందుకోచ్చిందంటే.

హెూలీ అనేది సంస్కృత పదం. వసంత కాలంలో వచ్చే ఈ పండుగను ఇండియా, నేపాల్, బంగ్లాదేశ్ లో హిందువులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకుంటారు.
హిరణ్య కశిపుడి కుమారుడు ప్రహ్లాదుడు విష్ణుభక్తుడు. విష్ణువును పూజించడం మాన్పించేందుకు హిరణ్య కశిపుడు ప్రహ్లాదుణ్ని ఎన్నో చిత్రహింసలకు గురి చేస్తాడు. చివరిగా తన సోదరి హెూలిక అనే రాక్షసిని చితిలో కూర్చోమని చెప్పి, ఆమె ఒళ్లో ప్రహ్లాదుణ్ని కూర్చోమంటాడు. మంటలనుంచి రక్షించే శాలువాను హెూలిక ధరించడంవల్ల ఆమెకు మంటలు అంటుకోవు. ఆమె ఒడిలో కూర్చుని ప్రహ్లాదుడు విష్ణువును ప్రార్థిస్తాడు. విష్ణు మాయతో ప్రహ్లాదుడు మంటలనుంచి బయటపడతాడు. కానీ శాలువా ఎగిరిపోవడంతో హెూలిక ఆ మంటల్లో కాలిపోతుంది. హెూలిక దహనమైన రోజుగా హెూలీ జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో హెూలీ రోజున హెూలిక పేరుతో ఒక బొమ్మను తయారు చేసి దానికి నిప్పంటించి వేడుక జరుపుకుంటారు. తెలుగునాట కొన్ని ప్రాంతాల్లో హెూలికా దహన్ ను కామ దహనం అని కూడా అంటారు.

## ప్రత్యేక పూజలు

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హెూలీని జరుపుకుంటారు. ఈరోజు ప్రత్యేకంగా పూజలను నిర్వహిస్తారు. ఈరోజు ప్రత్యేకంగా తీపి వంటకాలను చేసుకుని ఆరగిస్తారు. దేశ వ్యాప్తంగా హెూలీని జరుపుకుంట్నున్నారు. తెలంగాణలోనూ రాజకీయ నేతల నుంచి సామాన్య ప్రజలు వరకూ ఈ హెూలీ వేడుకలో పాల్గొన్నారు.

# ఉత్సాహంగా హెూలీ సంబరాలు

**చందుర్తి, నేటిధాత్రి:**
హెూలీ' వస్తుందంటే చాలు.. దేశమంతా పండుగే. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి. ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయి. హెూలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. హెూలీని 'హెూళికా పుర్ణిమ'గా కూడ వ్యవహరిస్తారు. ఏటా ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈ పండుగను.. హెూలీ, కాముని పున్నమి, డోలికోత్సవం అని కూడా అంటారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు మల్యాల గ్రామంలో హెూలీ సంబరాలు మొదలయ్యాయి. సోమవారం ఉదయం ఇళ్ల నుంచి బయటకు వచ్చి పిల్లలు,యువతతో పాటు



కుటుంబ సభ్యులు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ.. రంగు రంగుల నీళ్లు చల్లుకుంటూ ఎంతో ఆనందంగా హెూలీ పండుగ జరుపుకున్నారు. చిన్నా పెద్దా అంతా కలిసి రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హెూలీ పండుగను ఎంతో ఉత్సాహంగా, సంబరంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఆట, పాటలతో యువత రచ్చ చేస్తున్నారు. దీంతో గ్రామాలలో వీధులు సందడిగా మారాయి. హెూలీని ఎంతో హుషారుగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా తమ హెూలీ సెలబ్రేషన్స్ ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# బఆనందంగా హెూలీ పండుగ సంబరాలు

**చిల్పూర్,(జనగాం), నేటిధాత్రి:**
హెూలీ పండుగ సంబరాలను చిల్పూర్ మండలంలోని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలు లింగంపల్లి, వెంకటాద్రి పేట, నష్కల్, కృష్ణాజి గూడెం, మల్కాపూర్, రాజవరం గ్రామంతో పాటు చిన్న పెండ్యాల గ్రామంలో ప్రజలు సోమవారం హెూలీ పండుగను పురస్కరించుకొని హెూలీ సంబరాలను చిన్న పెద్ద తేడా లేకుండా యువతి యువకులు ఒకరికి ఒకరు రంగులను చల్లుకుంటూ హెూలీ సంబరాలు అంగరంగ వైభవంగా ఆనందంగా నిర్వహించుకున్నారు. హెూలీ పండుగ వస్తుందంటే చాలు. చిన్నలు పెద్దలు హెూలీ సంబరాల్లో మునిగిపోతారు. దీపావళి పర్వదినం అనంతరం దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పర్వదినాల్లో హెూలీ ఒక వేడుక. ఈ పర్వదినం సత్య యుగం నాటి నుండి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయి. హెూలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం




అంటారు. హెూలీని 'హెూళికా పుర్ణిమ' గాను వ్యవహరిస్తారు. ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలో పౌర్ణమి కాముని దహనం మరుసటి రోజున వచ్చే ఈ పండుగను హెూలీ కాముని పున్నమి, డోలికోత్సవం అని కూడా పిలుస్తుంటారు. హెూలీ పండుగ సోమవారం ఉదయం ఇళ్ల నుంచి బయటకు వచ్చి పిల్లలు,యువతతో పాటు కుటుంబ సభ్యులు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ రంగు రంగుల నీళ్లు చల్లుకుంటూ ఎంతో ఆనందంగా హెూలీ పండుగ జరుపుకున్నారు. చిన్నా పెద్దా అంతా కలిసి రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హెూలీ పండుగను ఎంతో ఉత్సాహంగా, సంబరంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. దీంతో పలు గ్రామాల్లో వాడవాడల్లో ఇంటి ముంగిళ్ళు రంగుల మయంగా మారాయి. ఆట, పాటలతో యువత కేరింతల కొడుతూ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు. దీంతో గ్రామాలలో వీధులు సందడిగా మారాయి. హెూలీని ఎంతో హుషారుగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ హెూలీ సెలబ్రేషన్స్ ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఒకరికి ఒకరు హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# రాష్ట్ర ఉపాధ్యక్షున్ని సన్మానించిన ముదిరాజ్ సంఘం

- రాష్ట్ర వైస్ చైర్మన్ ఆకుల సుభాష్ ముదిరాజ్

**గణపురం నేటిధాత్రి:**
గణపురం మండలంలోని ధర్మ రావు పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొపెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏన్నికైన సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గ్రామం ధర్మారావుపేట ఆకుల సుభాష్ ముదిరాజ్ ను ఈరోజు జిల్లా ఉపాధ్యక్షులు అల్లం స్వామి ముదిరాజ్, బుద్దారం కుల సంఘం అధ్యక్షులు మాల రవి ముదిరాజ్, రామాంజపూర్ సొసైటీ మాజీ అధ్యక్షులు ఘనవేణి అనిల్ కుమార్ ముదిరాజ్, గణపురం మండల మేపా అధ్యక్షులు అల్లం రవీందర్ ముదిరాజ్



తదితర నాయకులు. వారి స్వంత గ్రామం ధర్మారావుపేట లొ స్వగృహం నందు సన్మానిచ్చడం జరిగింది. ఆకుల సుభాష్ గ్రామీణ స్థాయి నుండి మండల జిల్లా రాష్ట్ర స్థాయికి చేరడం పట్ల హార్షం వ్యక్తం చేశారు. వారు ప్రజా క్షేత్రంలో మంచి గుర్తింపు వున్నా నాయకుడిగా ఎదగడం వారు చేస్తున్ సేవ కార్యక్రమాలు అందుకు నిదర్శనం అని వారు తెలిపారు.

# గుడిపేట గ్రామంలో హెూలీ సంబరాలు



**చందుర్తి, నేటిధాత్రి:**
ఆనందోత్సాహాల మధ్య హెూలీ పండుగ సంబరాలు. ఈరోజు జోగాపూర్. గుడిపేట గ్రామంలో అంబరాన్నంటిన సంబరాలు హెూలీ పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో ఊరు వాడ ఏకమై యువకులు. మహిళలు. చిన్నారులు హూత్సహంగా హెూలీ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు ఈకార్యక్రమంలో ఆరేసంక్షేమ సంఘం అధ్యక్షుడు వరికేల శ్యాంరావు. ఉపాధ్యక్షులు బోరుగాయ తిరుపతి తో పాటు యువకులు అమరబండ జలంధర్. రాజు. నవీన్. ప్రశాత్. విజయ్. రాములు. శ్రీకాంత్. సాయి కుమార్. నికిల్. వంశీ తదితరులు పాల్గొని రంగులతో కేరింతలు కొడుతూ పెద్ద సంఖ్యలో పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు

**వనపర్తి నేటిదాత్రి:**
వనపర్తి పట్టణంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించామని వర్తక సంగం అధ్యక్షులు పాలారి సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ వేడుకలలో కిరాణం వ్యాపారులు వర్తక సంఘం కమిటీ నాయకులు నరేష్ ఈ సందర్భంగా కిరాణము వ్యాపారులకు



పాలాది హెూలీ శుభాకాంక్షలు తెలిపారు

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా హెూలీ సంబరాలు

**భూపాలపల్లి నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా హెూలీ సంబరాలు జరిగాయి ఈ కార్యక్రమానికి ఎస్పి కిరణ్ ఖారే ముఖ్యఅతిథిగా హాజరై జర్నలిస్టులు పోలీస్ సిబ్బందితో కలిసి అందరికీ రంగులు పూస్తూ హెూలీ ఆడారు ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ మాట్లాడుతూ జిల్లా ప్రజల అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు అలాగే పోలీస్ సిబ్బందికి జర్నలిస్టు మిత్రులకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు కాటారం డిఎస్పి




రామ్మోహన్ భూపాలపల్లి సీఐ నరేష్ చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ భూపాలపల్లి ఎస్సైలు సుధాకర్ సంధ్యారాణి పవన్ కుమార్ సాంబమూర్తి పోలీస్ సిబ్బంది జర్నలిస్టులు పాల్గొన్నారు

# నేటి నుండి శ్రీ నాగులమ్మ తల్లి సుంకు పండగ

- మంగళవారం మండేమెలుగుట కార్యక్రమం తో మొదలు





**మంగపేట నేటిధాత్రి:**
మంగపేట మండలం వాగొడ్డు గూడెం పంచాయతీ పరిధి లో గల లక్ష్మీనర్సాపూర్(రాజుపేట) గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఆదివాసీ సంప్రదాయ బద్దంగా “సుంకు పండగ” ను మార్చి26 నుండి మార్చి 29 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు,ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ తెలిపారు. ప్రతీ యేట పాల్గుణ శుద్ధ పౌర్ణమి ఉన్న వారం లో మహా జాతర , సుంకు పండగలను ప్రతి రెండేళ్ల కోసారి జరుపుకోవడం ఆనవాయితీగా వొస్తుంది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మార్చి 26 మంగళవారం మండే వెలుగుట పూజలతో ప్రారంభవుతుందని,మార్చి 27 బుధవారం అమ్మవారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని,అదేవిధంగా మార్చి 28 గురువారం గోదావరి పుణ్యస్నానాలు ,అదే రోజు రాత్రి 11.45 గంటలకు సుంకు పండగ నిర్వహించి,అమ్మవారి ఏల్పుల యొక్క డాలు గుడ్డ చరిత్ర ను కోయ పూజారుల చే ఆర్తి బిడ్డల డోలు వాయిద్యాల నడుమవివరించడం జరుగుతుందని ,శుక్రవారం అమ్మవారి ఊరేగింపు తో సుంకు పండగ ఉత్సవం ముగుసుతుందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు ఆద్యంతం ఆదివాసీ పూజారులు,వడ్డెలు సమక్షం లో జరుగుతుందని,సుంకు పండగ కు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు

# హెూలీ పండుగ సంబరాలు

- పండుగలు పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు భాగ్యరాజ్...



**కొల్చారం, ( మెదక్), నేటిధాత్రి:**
హెూలీ పండుగ సందర్భంగా సోమవారం నాడు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు భాగ్యరాజ్ తూప్రాన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హెూలీ సంబరాలు జరుపుకున్నారు. తూప్రాన్ రియల్ ఎస్టేట్ జయ హనుమాన్ కార్యాలయంలో జరుపుకోవడం జరిగింది. హెూలీ పండుగ సందర్భంగా స్థానిక తూప్రాన్ డి.ఎస్.పి గారికి, సిఐ గారికి, ఎస్సై గారికి తుఫాన్ పట్టణ ప్రజలకు,తూప్రాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్, ఆర్ఎంపి పిఎంపి మహమ్మద్అప్సర్ ,పన్నీరు రాము, గడ్డం రవీందర్,ఆకుల కుమార్,మంజునాగరాజు గౌడ్, తాటి గోపి, తాటి విశ్వనాథ్, గడ్డం ప్రశాంత్, మహేష్ యాదవ్,గడ్డం శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కి పితృవియోగం



**పాలకుర్తి, నేటిధాత్రి:**
పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ తండ్రి (కోతి) పిచ్చయ్య వారి స్వగ్రామం మల్లంపల్లి గ్రామంలోని వారి ఇంటి వద్ద అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు వారి ఇంటికి వెళ్లి మృతుడి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట పాలకుర్తి మండల మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, శాతపురం గ్రామ మాజీ సర్పంచ్ పసులాది సుశీల వెంకటేష్, మండల సీనియర్ నాయకులు లోనే శ్రీనివాస్, లక్ష్మీనారాయణ పురం మాజీ సర్పంచ్ బండి పెళ్లి మనేమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మాస్కో ఉగ్రదాడి ఘటన

## కోర్టు ముందు నేరాన్ని అంగీకరించిన ఉగ్రవాదులు



**డేస్క్, నేటిదాత్రి:**
రష్యా రాజధాని మాస్కోలో శుక్రవారం రాత్రి భారీ ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ దాడి ఘటనలో ఇప్పటి వరకూ 11 మందిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ఆ 11 మందిలో నలుగురు ఉగ్రవాదులు ఉన్నారు. ఆ నలుగురిలో ముగ్గురు ముష్కరులు తాజాగా నేరాన్ని అంగీకరించారు. దీంతో ఈ నలుగురినీ మే 22 వరకూ కస్టడీలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. తమ అదుపులో ఉన్న దలేర్డ్జోన్ మిర్జోయెవ్ (32), సైదాక్రమి రచబలిజోడా (30), ముఖమ్మద్సోబిర్ ఫైజోవ్ (19), షంసిదిన్ ఫరీదుని (25) ముష్కరుల్ని మాస్కోలోని బాస్మన్నీ జిల్లా కోర్టు ముందు పోలీసులు హాజరుపరిచారు. వారిలో ముగ్గరు నేరాన్ని అంగీకరించారు. సంగీత కచేరీపై తుపాకులు, బాంబులతో విరుచుపడిన వారిలో తామూ ఉన్నామని కోర్టుకు వెల్లడించారు. కాగా, వీరిని ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఇస్లామిక్ స్టేట్-ఖొరాసన్ ఉగ్రముఠాకు చెందిన వారిగా అనుమానిస్తున్నారు. ఈ నలుగురిలో ముగ్గురు కోర్టు ముందు నేరాన్ని అంగీకరించగా.. ఒకరు మాత్రం మాట్లాడలేని స్థితిలో ఉన్నట్లు తెలిసింది. అతడు విచారణ జరుగుతున్నంత సేపూ వీల్‌ఛైర్‌లో కళ్లు మూసుకొనే ఉన్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మిగిలిని ముగ్గురూ కూడా తీవ్ర గాయాలతో ఉన్నట్లు తెలిపింది. శుక్రవారం రాత్రి ప్రముఖ రష్యన్ రాక్ బ్యాండ్ ఫిక్‌నిక్ సంగీత కార్యక్రమం జరుగుతున్న క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని ఐఎస్ఐఎస్ (%×ూ×ూ%) ప్రకటించింది. తొలుత కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు అక్కడున్నవారిపై కాల్పులు జరిపి బీభత్సం సృష్టించారు. మ్యూజిక్ షో ముగియడంతో బయటకు వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా కాల్పులు జరిపారు. అయితే ఏం జరుగుతుందో తెలియక అక్కన్నవారు సీట్ల మధ్య దాక్కున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హాలులో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ దాడి ఘటనలో సుమారు 130 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా.. వంద మందికి పైగా గాయాలపాలయ్యారు.

# అమెజాన్ వర్కర్‌నంటూ వచ్చి

♦ రూ. 29 లక్షల ఆభరణాలు దోచుకెళ్లాడు..!



**డేస్క్, నేటిధాత్రి:**
అమెజాన్ వర్కర్‌నంటూ ఓ వ్యక్తి ఇండ్లు, అపార్ట్‌మెంట్లలో చొరబడి బంగారం ఆభరణాలు, నగదు, విలువైన వస్తువులు దొంగిలిస్తున్నాడు. ఈ ఘటనలు న్యూయార్క్ పొరుగున ఉన్న ఆస్టోరియా, సన్నీసైడ్ ప్రాంతాల్లోని తొమ్మిదికి పైగా అపార్ట్‌మెంట్లలో చొరబడి లండన్ క్యాష్ తోపాటు రూ. 29 లక్షల విలువైన బంగారం ఆభరణాలు దోచుకెళ్లాడని న్యూయార్క్ పోలీసులు తెలిపారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఆ వ్యక్తిపై తయారు చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. సదరు వ్యక్తి అమెజాన్ వర్కర్‌నంటూ ఇండ్లలోకి వచ్చి అక్కడి పరిసరాలు అన్నీ చూస్తాడు. తదుపరి ఇంట్లోకి చొరబడి నగదు, ఆభరణాలు ఎత్తుకెళ్తాడు. సన్నీ సైడ్ ప్రాంత నివాసి ఎస్రా ఇస్లాస్ అనే బాధితురాలు మాట్లాడుతూ.. సదరు వ్యక్తి తమ బాత్ రూమ్ ద్వారా ఇంట్లోకి ప్రవేశించి.. 9000 డాలర్లు (రూ. 7.5 లక్షలు) దోచుకెళ్లాడని తెలిపింది. తన 12 ఏండ్ల కూతురు భవిష్యత్ కోసం పొదుపు చేసిన సొమ్ము దోచుకెళ్లాడని ఆరోపించింది. గత జనవరి నుంచి సదరు వ్యక్తి ఈ దొంగతనాలు చేస్తూనే ఉన్నాడు. ఈ నెల ఐదో తేదీన సన్నీసైడ్ ప్రాంతంలోని స్కిల్ మ్యాన్ ఎవెన్యూలో గల ఇంటి కిటికి బద్దలు కొట్టి ఇంట్లోకి ప్రవేశించాడు ఆ దొంగ. ఆ ఇంట్లో 6,500 డాలర్ల (రూ. 5.4 లక్షలు) విలువైన బంగారం ఆభరణాలు, రూ. 16 వేల క్యాష్ (200 డాలర్లు) దోచుకెళ్లాడు. న్యూయార్క్ సిటీ సబర్బన్ ప్రాంతం న్యూ బర్గ్ లోని ఇంట్లోకి ఈ నెల రెండో తేదీన సాయుధ దొంగల ముఠా ఎంటరై ఆ ఇంటి కుటుంబ సభ్యులు చూస్తుండగానే మనీ దోచుకెళ్లింది. అమెజాన్ వర్కర్ నంటూ ఓ వ్యక్తి తలుపు కొడతాడు. ఇంటి యజమాని తలుపు తీయగానే సంతకం చేయమని అంటాడు. ఈ లోపు తుపాకీ గురి పెడతాడు. అతడితోపాటు వచ్చిన ముగ్గురు దొంగలు.. ఇంట్లో వారందరిని ఒకే చోట కూర్చుండబెట్టి విలువైన వస్తువులు, నగదు తీసుకుని, ఇంటికి తాళం వేసి పారిపోతున్నారని వార్తలొచ్చాయి.


# న్యూరాలింక్ ప్రయోగాల్లో ముందడుగు

➤ మెదడులోని చిప్ సాయంతో పక్షవాత రోగి ట్వీట్




**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
'ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్‌కు చెందిన న్యూరాలింక్ కంపెనీ ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. పక్షవాత రోగి నొలండ్ అర్బాగ్ తన మెదడులోని చిప్ సాయంతో మొదటిసారిగా ట్వీట్ చేశారు. తన ఆలోచనలు, న్యూరాలింక్ సైబర్‌నెటిక్ ఇంప్లాంట్ సాయంతో తాను ఈ పని చేశానని ఆయన చెప్పారు. 'నన్ను రోబో అనుకొని ట్విట్టర్(ఎక్స్‌కు గతంలోని పేరు) నన్ను నిషేధించింది. కానీ ఎక్స్, ఎలాన్ మస్క్ తిరిగి నా ఖాతా పునరుద్ధరించారు' అని ఆయన ట్వీట్ చేశారు. 'న్యూరాలింక్ టెలీపతి పరికరాన్ని ఉపయోగించి, కేవలం ఆలోచనల ద్వారా చేసిన మొట్టమొదటి పోస్ట్' అని అర్బాగ్ ట్వీట్‌కు మస్క్ స్పందించారు. ఇటీవలే అర్బాగ్ బ్రెయిన్ చిప్ సాయంతో వీడియో గేమ్స్ ఆడారు.

# లండన్ రోడ్డు ప్రమాదంలో భారతీయ విద్యార్థిని మృతి




**డేస్క్, నేటిధాత్రి:**
విదేశాల్లో భారత విద్యార్థుల మరణాలు కలచివేస్తున్నాయి. ఉన్నత చదువుల కోసం ఫారన్ వెళ్లి అక్కడ జరిగిన అనుకోని ఘటనల్లో భారతీయ విద్యార్థులు మరణిస్తున్న వరుస ఘటనలు ఇటీవలే వెలుగు చూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా లండన్ లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో నీతీ అయోగ్ మాజీ ఉద్యోగురాలు, పీహెచ్‌డీ విద్యార్థి చేష్టా కొచ్చర్ ప్రాణాలు కోల్పోయారు. హర్యానా గురుగ్రామ్‌కు చెందిన చేష్టా (33) గత సెప్టెంబర్‌లో పీహెచ్‌డీ కోసం లండన్ వెళ్లారు. అక్కడ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీన రాత్రి 8:30 గంటల సమయంలో సెంట్రల్ లండన్‌లో సైకిల్‌పై ప్రయాణిస్తున్న చేష్టాను ఓ ట్రక్కు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కాగా, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ ఎస్పీ కొచ్చర్ కూతురే చేష్టా కొచ్చర్. కూతురి మరణవార్త విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదం చేష్టా కుటుంబంలో విషాదం నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా జరగడం చాలా బాధాకరమన్నారు. గతంలో ఆమె ఢిల్లీ యూనివర్సిటీ, అశోక యూనివర్సిటీ, పెన్సిల్వేనియా, షికాగో యూనివర్సిటీలో చదువుకున్నారు. 2021 నుంచి 23 మధ్యకాలం నీతీ అయోగ్‌లో పని చేశారు. ఈ నేపథ్యలో చేష్టా మృతిపై నీతీ అయోగ్ మాజీ సీఈఓ అమితాబ్‌కాంత్ స్పందించారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు. చేష్టా ఎంతో ధైర్యవంతురాలని, గతంలో తనతో కలిసి పనిచేసినట్లు చెప్పారు. ఇంత త్వరగా ఆమె ఈ లోకాన్ని వదిలివెళ్లడం బాధాకరమన్నారు.

# 31న మహార్యాలీ

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టుపై నిరసనకు విపక్షాల పిలుపు


- ➤ రామ్‌లీలా మైదానంలో భారీ సభకు ఏర్పాట్లు
- ➤ ఆమ్ ఆద్మీ ఢిల్లీ కన్వీనర్ గోపాల్‌రాయ్ వెల్లడి
- ➤ ఈడీ కస్టడీ నుంచే అరవింద్ కేజ్రీవాల్ పాలన
- ➤ తొలి ఆదేశాలు ఇచ్చిన ఢిల్లీ ముఖ్యమంత్రి
- ➤ నగర నీటి సమస్యపై మంత్రి అతిశీకి సూచనలు




**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఈ నెల 31న విపక్షాలు 'మహా ర్యాలీ' నిర్వహించనున్నట్టు ఆప్ ఢిల్లీ కన్వీనర్ గోపాల్ రాయ్ వెల్లడించారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో.. దేశ ప్రయోజనాలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇండియా కూటమి అగ్రనేతలు ఈ మహార్యాలీలో పాల్గొంటారని తెలిపారు. 'ఒక్క కేజ్రీవాల్ విషయమే కాదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తప్పుడు కేసులు, దర్యాప్తు సంస్థలతో మొత్తం విపక్షాన్ని భయపెట్టేందుకు కుట్రలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే మద్యం పాలసీ కేసులో రెండేండ్లుగా దర్యాప్తు చేస్తున్నా ఒక రూపాయైనా రికవరీ చేశారా? అని ప్రశ్నించారు. ఇదే మద్యం పాలసీ కేసులో అరెస్టయిన శరత్‌చంద్రా రెడ్డిని.. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ ఇవ్వడం, ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీజేపీకి రూ. 60 కోట్ల విరాళం అందజేయడం ద్వారా విడుదల చేశారని ఆరోపించారు. జైలు నుంచే పాలనా ఆదేశాలు ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచే పాలన సాగిస్తున్నారు. ఆయన తొలిసారిగా పాలనపరమైన ఆదేశాలు జారీచేశారు. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు మంచినీటి సరఫరా, మురుగు నీరు సమస్యల పరిష్కారానికి సంబంధించి ఢిల్లీ నీటి వనరుల శాఖ మంత్రి ఆతిశీకి పలు సూచనలతో కూడిన నోట్‌ను పంపించారు. తనకు సీఎం కేజ్రీవాల్ నుంచి శనివారం రాత్రి ఆదేశాలు అందాయని మంత్రి ఆతిశీ ఆదివారం వెల్లడించారు. ఆ నోట్‌ను చదువుతుంటే తనకు కండ్లలో నీళ్లు వచ్చాయని, తాను ఇబ్బందులు పడుతున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి కేజ్రీవాల్ నిత్యం తపిస్తున్నారని పేర్కొన్నారు.

# మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచిన కేట్

➤ క్యాన్సర్ ప్రకటన వీడియో ఫేక్ అంటూ ప్రచారం



**బ్రిటన్, నేటిధాత్రి:**
బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచారు. గత మూడు నెలలుగా కేట్ బాహ్యప్రపంచానికి కనిపించడం లేదన్న విషయం తెలిసిందే. దీంతో ఆమె చుట్టు ఎన్నో కథనాలు వినిపించాయి. పొత్తి కడుపు ఆపరేషన్ అనంతరం కేట్ కోమాలోకి వెళ్లిపోయిందంటూ ప్రచారం జరిగింది. అయితే, వాటన్నింటికీ చెక్‌పెడుతూ.. కేట్ గత శుక్రవారం ఓ వీడియో సందేశాన్ని విడుదల చేసింది. తనకు క్యాన్సర్ నిర్ధారణ అయ్యిందని, ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నట్లు వెల్లడించింది. అయితే, ఇప్పుడు ఆ వీడియో కూడా ఫేక్ అనే వాదన వినిపిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వీడియోను రూపొందించారంటూ ప్రచారం జరుగుతోంది. వీడియోలో కేట్ బ్లాక్ అండ్ వైట్ టీషర్ట్, బ్లూ జీన్స్ ధరించి లూజ్ హెయిర్‌తో గార్డెన్‌లో బెంచ్‌పై కూర్చొని కనిపించింది. అయితే, కేట్ వెనకున్న గడ్డి, పూల మొక్కలు ఎందుకు గాలికి కదలడం లేదు అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఈ వీడియో ఏఐ ఆధారిత ఫేక్ వీడియో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### కేట్ అదృశ్యం

అనారోగ్యం వల్ల కేట్ పొత్తికడుపు శస్త్రచికిత్స చేయించుకున్నారని, ప్రస్తుతం ఇంట్లో కోలుకుంటున్నారంటూ ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే, అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆమె బయట ఎక్కడా కనిపించలేదు. అధికారిక కార్యక్రమాల్లో కూడా యువరాజు విలియం ఒక్కరే పాల్గొంటూ వస్తున్నారు. దీంతో కేట్ చుట్టూ ఎన్నో కథనాలు వినిపించాయి. శస్త్రచికిత్స అనంతరం కేట్ కోమాలోకి వెళ్లిపోయిందంటూ ప్రచారం జరిగింది. ఇదే సమయంలో యువరాజు విలియంకు అతని స్నేహితురాలు 40 ఏళ్ల సారా రోజ్ హాండ్బురీ (%ూఖతీఖష్ట =శీంవ ఝఅఎబతీఎ%)తో అఫైర్ ఉందంటూ వార్తలు బయటకు వచ్చాయి. ఈ నేపథ్యంలో గత శుక్రవారం కేట్ ఓ వీడియో సందేశం ద్వారా తాను క్యాన్సర్ బారిన పడినట్లు వెల్లడించారు.

### క్యాన్సర్ బారినపడినట్లు ప్రకటించిన కేట్

అయితే, ప్రస్తుతం తాను బాగానే ఉన్నానని, రోజురోజుకూ బలపడుతున్నట్లు అందులో పేర్కొన్నారు. అనారోగ్యం వల్ల జనవరిలో పొత్తికడుపు శస్త్రచికిత్స చేయించుకున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతం అయినప్పటికీ ఆ తర్వాత నిర్వహించిన వైద్య పరీక్షల్లో తనకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని పేర్కొన్నారు. 'ఈ విషయం తెలిసి నేను, నా భర్త, రాజ కుటుంబం షాక్‌కు గురయ్యాం. నా మెడికల్ టీం సూచనల మేరకు చికిత్స తీసుకుంటున్నాను. ఈ ట్రీట్‌మెంట్ ప్రస్తుతం తొలి దశలో ఉంది. నా వద్ద అద్భుతమైన వైద్య బృందం ఉంది. వారు నన్ను చాలా జాగ్రత్తగా చూసుకుంటున్నారు. దానికి నేను చాలా కృతజ్ఞురాలిని. ప్రస్తుతం నా ఆరోగ్యం మెరుగుపడుతోంది' అని కేట్ వివరించారు. మరోవైపు ఈస్టర్ తర్వాతే కేట్ తన రాచరిక విధుల్లో పాల్గొంటారని రాజభవనం ఓ ప్రకటనలో తెలిపింది. అయితే, ఇప్పుడు ఆ వీడియోపై నెటిజన్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన పాక్ నేతలు

♦ ప్యాకేజీ ప్రకటించిన పంజాబ్ సీఎం మరియం



**డేస్క్, నేటిదాత్రి:**
దేశవ్యాప్తంగా హోలీ సంబరాలు ఘనంగా జరుతున్నాయి. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా రంగుల పండులో పాల్గొన్నారు. పలు దేశాల్లోనూ హిందువులు హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. హోలీ సందర్భంగా ఆస్ట్రేలియాలోని హిందువుల ఆస్ట్రేలియా ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. ఇక పొరుగు దేశమైన పాక్‌లోని హిందూ సమాజానికి పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ హోలీ, అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ శుభాకాంక్షలు చెప్పారు. పాక్ రాజ్యాంగం మత స్వేచ్ఛకు భరోసా ఇస్తుందన్నారు. పండుగ హిందువుల జీవితాల్లోనే కాకుండా ప్రజలందరి జీవితాల్లో శాంతి, శ్రేయస్సు, సంతోషాన్ని తీసుకురావాలని తన సందేశంలో పేర్కొన్నారు. పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ చైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ సైతం హోలీ వేడుకలు జరుపుకుంటున్న వారికి శుభాకాంక్షలు చెప్పారు. పంజాబ్ సీఎం మరియం నవాజ్ సైతం హోలీ సందర్భంగా హిందూ సమాజానికి శుభాకాంక్షలు తెలుపుతూ.. 700 హిందూ కుటుంబాలకు ప్రత్యేక హోలీ ప్యాకేజీని సీఎం ప్రకటించారు. ప్యాకేజీలో ఒక్కొక్కరికి రూ. 10వేల చెక్కులను పంపిణీ చేయనున్నారు.

# నడి సంద్రంలో ఫిషింగ్ బోట్ 'ప్రేమ్‌సాగర్' మునక

▶▶ మత్స్యకారులను రక్షించిన తీర రక్షక దళం



**డేస్క్, నేటిధాత్రి:**
పోరుబందర్‌కు 50 కిలోమీటర్ల దూరంలో నడి సముద్రంలో ఫిషింగ్ బోట్ 'ప్రేమ్‌సాగర్' మునిగిపోతున్నట్టు సమాచారం అందుకున్న భారత తీర రక్షక దళం తక్షణమే స్పందించింది. %×జ+% షిప్ %జ%-16 లో తీర రక్షక దళ సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. అప్పటికే సగానికిపైగా మునిగిన మత్స్యకారుల పడవలోకి మరిన్ని నీళ్లు రాకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేసి.. అందులో చిక్కుకున్న ఐదుగురు మత్స్యకారులను సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. అనంతరం బాధిత మత్స్యకారులను తమ పడవలోకి ఎక్కించుకుని, మునిగిపోతున్న మత్స్యకారుల బోట్‌ను తమ బోట్‌కు కట్టుకుని కోస్ట్ గార్డ్ సిబ్బంది తీరానికి లాక్కొచ్చారు. మత్స్యకారులను రెస్క్యూ చేసేటప్పటికే వారి పడవ దాదాపు 75 శాతం మునిగిపోయిందని, ఆ తర్వాత తీరానికి లాక్కొస్తుండగా పోరుబందర్‌కు 12 కిలోమీటర్ల దూరంలో మొత్తం మునిగిపోయిందని కోస్ట గార్డ్ సిబ్బంది తెలిపారు. రెస్క్యూ చేసి తీసుకొచ్చిన మత్స్యకారులను పోరుబందర్‌లో మత్స్యకార సంఘానికి అప్పగించినట్లు తెలిపారు. ఇండియన్ కోస్ట గార్డ్ సిబ్బంది వారం రోజుల క్రితం కూడా అంటే మార్చి 20న మునుగుతున్న పడవ నుంచి 8 మంది మత్స్యకారులను రెస్క్యూ చేశారు. కర్ణాటక రాష్ట్రంలోని కుందపుర తీరంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

# షూటర్లతో తండ్రిని చంపించిన 16 ఏళ్ల కొడుకు



**లక్నో, నేటిధాత్రి:**
ఖర్చుల కోసం తగినంత డబ్బులు ఇవ్వనందుకు 16 ఏళ్ల కుమారుడు తన తండ్రిని హత్య చేయించాడు. దీని కోసం ముగ్గురు షూటర్లను నియమించాడు. ఈ హత్యపై దర్యాప్తు చేసిన పోలీసులు ఈ విషయం తెలుసుకుని షాక్ అయ్యారు. ముగ్గురు వ్యక్తులతోపాటు ఆ బాలుడ్ని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 21న పట్టి ప్రాంతంలో బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు 50 ఏళ్ల వ్యాపారవేత్త మహ్మద్ నయీమ్‌పై కాల్పులు జరిపి చంపారు. ఈ హత్యపై దర్యాప్తు చేసిన పోలీసులు, హంతకులైన పీయూష్ పాల్, శుభమ్ సోనీ, ప్రియాంషులను అరెస్ట్ చేశారు. కాగా, ముగ్గురు నిందితులను ప్రశ్నించిన పోలీసులు వారు చెప్పింది విని షాకయ్యారు. మహ్మద్ నయీమ్‌ను హత్య చేసేందుకు ఆయన 16 ఏళ్ల కుమారుడు ఆ షూటర్లను నియమించుకున్నట్లు తెలుసుకున్నారు. తండ్రిని చంపితే ఆరు లక్షలు ఇస్తానని ఒప్పందం చేసుకున్న ఆ యువకుడు వారికి రూ. 1.5 లక్షలు చెల్లించినట్లు పోలీసులు తెలిపారు. కోరికలు తీర్చుకునేందుకు తరచుగా షాపులో డబ్బులు లేదా ఇంట్లోని నగలను దొంగిలించేవాడని చెప్పారు. గతంలో కూడా తండ్రిని చంపేందుకు ప్లాన్ వేసిన అతడు విఫలమయ్యాడని పోలీసులు తెలిపారు. నిందితుడైన మైనర్ బాలుడ్ని బాలల కేంద్రానికి తరలించినట్లు వెల్లడించారు.

# ఐసిస్‌తో సంబంధాలున్న ఐఐటీ విద్యార్థి అరెస్ట్



**గువాహటి, నేటిధాత్రి:** ఉగ్రవాద సంస్థ ఐసిస్‌లో చేరుతానంటూ కనిపించకుండా పోయిన ఐఐటీ గువాహటి స్టూడెంట్‌ను అస్సాం స్పెషల్ టాస్క్ ఫోర్స్ బలగాలు అరెస్టు చేశాయి. సదరు విద్యార్థికి ఐసిస్‌తో సంబంధాలు ఉన్నట్టు కొన్ని ఆధారాలు లభ్యమయ్యాయని పోలీస్ అధికారి ఒకరు ఆదివారం వెల్లడించారు. ఐఐటీ-గువాహటి క్యాంపస్‌లో నాలుగో ఏడాది బయో టెక్నాలజీ చదువుతున్న విద్యార్థి తౌసీఫ్ అలీ ఫారూకీని అరెస్టు చేసినట్టు ఎస్‌టీఎఫ్ ఐజీ పార్థసారథి మహంతా మీడియాకు తెలిపారు. నిందితుడిపై ఐపీసీలోని వివిధ సెక్షన్లు, ఉపా కింద కేసులు నమోదు చేసినట్టు చెప్పారు.

# కొప్పుల ఈశ్వర్ కాదుగెలిచేది పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలే!!

- నేను ఒక సాదాసీదా మనిషిని!!
- ప్రజల్లో ఉండే మనిషిని. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల



**జగిత్యాల, నేటిధాత్రి:**

రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ధర్మపురి పట్టణ ముఖ్య నాయకులతో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేసిన పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ,ఈ సమావేశంలో కొప్పుల మాట్లాడుతూ కార్యకర్తలు ,ఒక్క మాటలో చెప్పాలంటే అధికారం అనేది ఎవరికి శాశ్వత కాదు, ఒక సారి గెలుస్తాం, ఓ సారి ఓడిపోతాం, కార్యకర్తలు అధైర్య పడద్దు కాంగ్రెస్ పార్టీ పాలనలో మళ్ళీ రాష్ట్రం 10 సంవత్సరాల వెనక్కి వెళ్ళింది.కాంగ్రెస్ పరిపాలన లో సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో చర్చ జరగాలి.కెసిఆర్ పాలనలో రైతులకు అందిన నీళ్లు. కాంగ్రెస్ పార్టీ పాలన నీళ్లు ఎందుకు రావడం లేదు.కాళేశ్వరం ప్రాజెక్టు ను కావాలని బద్నాం చేసే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ..కాళేశ్వరం ప్రాజెక్టు భారీ వర్షాలకు వరదా ద్వారా ఒక పిల్లర్ కుంగిపోయింది.దానికి కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని, అసత్య ప్రచారం చేస్తున్నారు,కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు ను చేసి మరమ్మతులు చేసి నీళ్లు ఇవ్వరాదా,కెసిఆర్ సర్కార్ లో కోతలు సమయం వచ్చింది నీళ్ళు ఆపండి అని రైతులు అనాడు అన్నారు. కాని ఇప్పుడు,కాంగ్రెస్ పార్టీ వచ్చి మూడు నెలలు ఇంత మార్పా.రైతులు పంటలకు నీళ్ళు అందక గోస పడుతున్న పరిస్థితి.రానున్నది కోతల సమయం కాంగ్రెస్ పార్టీ 500 బోనస్ ఇస్తుందో లేదో రైతులు వేచి చూస్తున్నారు నేను 26 సంవత్సరాలు సింగరేణి కార్మికుడిగా, సింగరేణి నాయకుడిగా పనిచేశాను తప్పించుకుని తిరిగే నాయకుడిని కాదు ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకున్ని గా ఉంటా,30 సంవత్సరాల ఇలాంటి మచ్చలేని ప్రజానాయకంగా ప్రజల మధ్య ఉన్న నాయకున్ని..అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కావచ్చు.కాని గెలిచేది మాత్రం పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలే.ఈ ఎలక్షన్లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ కొప్పుల ఈశ్వర్ గా పనిచేయాలి ,రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదు,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు అడిగిన కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించే పరిస్థితి.కాంగ్రెస్ పార్టీ మంత్రులు ముఖ్యమంత్రే స్వయంగా రైతు బంధు అడిగితే చెప్పు తీసి కొడతా అంటున్నారు,కాంగ్రెస్ పార్టీ డ్రామా కంపెనీ.ఈ ఆరు గ్యారెంటలు అమలు చేస్తాం అనుకున్నాం కాని ఎన్నికల కోడ్ వచ్చిందని నాటకానికి తెర లేపుతారు..తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కెసిఆర్ గారిని ఇష్టం వచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నాడు, రైతు బంధు అడిగితే రైతులను చెప్పుతో కొడుత అంటున్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఇప్పుడూ ఎన్నికలు వచ్చాయి, ఎక్కడెక్కడ నిండో ప్యారా షూట్ నాయకులు వస్తుంటారు.వాళ్ళు గెలిస్తే హైదరాబాద్ లో ఉంటూ వారి కార్పొరేట్ కంపెనీలు, పరిశ్రమలు చూసుకుంటారు, తప్ప ప్రజలకు ఏమి చేసేది అమీ ఉండదు.. ఇలాంటి నాయకులను గతం ఈ కుటుంబం నుండి ఈ పార్లమెంటు పరిధిలో గెలిచి అక్కడ ఉన్నారో చూసి ఉన్నాము.వీరికి 12 రాష్ట్రాల్లో కంపెనీ ఉన్నాయి.దేశంలో అత్యంత సంపన్నుల లెక్క తెస్తే 9 వ స్థానం లో ఉంటారు.ఇంత ఆస్తులు ఉన్న వీరికి రిజర్వేషన్ లో కాకుండా జనరల్ లో పోటీ చేయాలి వాళ్లు కోట్లకు కోటీశ్వరులు. నేను ఒక సాదాసీదా మనిషిని, ప్రజల్లో ఉండే మనిషిని.అని కొప్పుల ఈశ్వర్ అన్నారు..ఈ సమావేశం లో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపాలిటి చైర్మన్ సంగి సత్తమ్మ ఎంపీపీ చిట్టీ బాబు, జెడ్పిటిసి బత్తిని అరుణ, సౌల్ల భీమయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఇ%శీ%దారపు రామన్న, వైస్ ఎంపీపీ మహిపాల్, సునీల్ పాల్గొన్నారు

## పత్తిపాక గ్రామంలో గుడ్లగూబ పుస్తకావిష్కరణ

- పుస్తకావిష్కర్త, ప్రధాన వక్తగా హాజరైన డాక్టర్ నలిగంటి శరత్
- అతిథులు, ప్రముఖ న్యాయవాది, బహుజ మేధావి, బండి మొగిలి
- పుస్తక సమీక్షకులు డాక్టర్ కట్కూరి మహేందర్



**శాయంపేట, నేటిధాత్రి:**

హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో చెల్పూరి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన చెల్పూరి మొగిలి రాసిన గుడ్లగూబ పుస్తకా విష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పుస్తకావిష్కర్తగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ బహుజన విద్యార్థి నాయకులు డాక్టర్ నలిగంటి శరత్ చమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఈ గుడ్లగూబ పుస్తకము చదివి తీరాలి చెల్పూరి మొగిలి రాసిన ఈ గుడ్లగూబ పుస్తకం బహుజన సాహిత్యానికి ఒక చైతన్య వారధిగా నిలుస్తుంది అన్నారు సమాజంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాల పట్ల చాలా స్పష్టమైన అవగాహనతో విశ్లేషించి రాసినదే ఈ గుడ్లగూబ పుస్తకం అన్నారు. అతిధులు : ప్రముఖ న్యాయవాది అబేడ్కరీస్ట్ బహుజన మేధావి బండి మొగిలి మాట్లాడుతూ ప్రజాస్వామ్య మానవతా విలువలను, సామాజిక అసమానతలను పారదోలే చైతన్య ధివిటి చెల్పూరి మొగిలి రాసిన ఈ గుడ్లగూబ పుస్తకం అన్నారు. ప్రతీ మనిషిలో ఏదో ఒక నైపుణ్యం ఉంటుంది అది స్థాయికి, కులానికి, రంగుకు, సంబంధం లేనిది తమలో ఉన్న గొప్ప కళని గుర్తించి బైటికి తీసుకురావడం సమాజ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరం అన్నారు. పుస్తక సమీక్షకులు డాక్టర్ కట్కూరి మహేందర్ మాట్లాడుతూ "గుడ్లగూబ పుస్తకం ఏ ఒక్క వాదానికి పరిమితమైనది కాదు. సకల భావోద్వేగాల సమ్మేళనం, కాలాతీతమైన పుస్తకం ఇది అన్నారు". ఈ పుస్తకంలోని అంశాలు కరోన సంక్షోభిత సమయంలోని, రైతుల కష్టాలు, పల్లె ప్రకృతి అందాలు, రైతు కూలీలు, ఇలా అనేక అంశాలను తీసుకొని చాలా అద్భుతమైన బాషా సౌందర్యంతో రాసినదే ఈ గుడ్లగూబ పుస్తకము అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జన నిర్ణయం దినపత్రిక ఎడిటర్ దామెర రాజేందర్ మాట్లాడుతూ గుడ్లగూబ పుస్తకం రాయడం అభినందనియం నేటి సమాజానికి ఆస్తులు, పాస్తులే కాదు మనిషిలోని కలలు కూడా ఒక గొప్ప వారసత్వ ఆస్తిగా భావించాలి. సమాజంలో గాని కుటుంబంలో గాని మనుషులు బ్రతికున్నప్పుడే వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి సరైన సమయంలో గుర్తింపు ఇవ్వాలి. సాటి మనిషికి తోడుండాలి అన్నారు. అలా ఉన్నప్పుడు మాత్రమే మానవత్వపు వారసత్వ సమాజం జీవంతో ఉంటుంది అన్నారు. ఐరబోయిన భిక్షపతి మాట్లాడుతూ గుడ్లగూబ పుస్తకం చూసే దృష్టికోణాన్ని బట్టి పుస్తకం కనిలిస్తుంది. మనిషి దృష్టిలోనే తమ తత్వం దాగి ఉంది అన్నారు. మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ పత్తిపాక గ్రామానికి గర్వకారణం ఇలాంటి పుస్తకాలు రాసే వారసత్వం ఉన్న ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలిపారు. చెల్పూరి మొగిలి కవిగా సమాజానికి ఇంకా గొప్పగా తమ సేవలు అందించాలని అన్నారు.కందకట్ల గణేష్ మిత్రులు మాట్లాడుతూ చెల్పూరి మొగిలి బాల్య దశ నుండే సాహిత్య మేలుకువలు ఉన్న, మంచి కవి, చిత్రకారులు అని కొనియాడారు. అదే విధానంగా ఈ కార్యక్రమంలో ద్రావిడ కళా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షులు, రామంచ భరత్, తమ గళం విప్పి పాటలతో యావత్ ప్రజానీకాన్ని చైతన్య పరిచారు. ప్రజా వాగ్గేయ కారులు యోచన మాట్లాడుతూ మనిషిలోని కళలను గుర్తించి సమాజంలో మంచి గుర్తింపు, ప్రోత్సాహం, ఆర్థిక పరమైన సహకారం లేకపోవడం వల్ల ఎంతో మంది వెలుగులోకి రావడం లేదు. అన్నారు. కవి మొగిలి అభినందలు తెలిపారు. హైదర్ మాట్లాడుతూ మొగిలి బాల్యంలో ఎన్నో కష్టాలు, నష్టాలు ఎదుర్కొని ఉన్నతమైన భావాలతో కూడిన పుస్తకం రాయడం అభినందనీయం అన్నారు. మాతృక టీవీ సి ఈ ఓ లారా రాజు, పల్లెబోయిన సుధాకర్, ఆవునూరి విరాట్, సుమన్, పవన్న, గుర్రం రమేష్, నకిరబోయిన రాము, ప్రకాష్, వీరగాని భాస్కర్, మంద నరేష్, మంద శ్రీకాంత్, కల్లెపెల్లి ప్రశాంత్, అమృత రాజు, అనిల్, కాకతీయ యూనివర్సిటీ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, పత్తిపాక గ్రామ కుల సంఘాల పెద్దలు, యువత, మహిళలు, కుటుంబ సభ్యులు, గుడ్లగూబ పుస్తక రచయిత కవి చెల్పూరి మొగిలికి అభినందనలు తెలిపి కార్యక్రమాన్ని విజవంతం చేశారు.


## ఘనంగా హెూలీ సంబరాలు



**నిజాంపేట, నేటిదాత్రి:**

మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు పెద్ద, చిన్న, ముసలి, యువత అనే తేడా లేకుండా సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతాలకు అతీతంగా ప్రజలందరూ హెూలీ సంబరాలు నిర్వహించారు

## ఎన్ పి ఆర్ డి నూతన కమిటీలో లక్ష్మికి చోటు



**వనపర్తి, నేటిదాత్రి:**

ఎన్ పి ఆర్ డి రాష్ట్ర నూతన కమిటీలో వనపర్తి పట్టణానికి చెందిన లక్ష్మికి చోటు లభించినందుకు ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి శ్యామ్ సుందర్ రెడ్డి మీసాల మోహన్ ప్రభాకర్ శెట్టి భాగ్యలక్ష్మి మంగమ్మ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు ఎన్ పి ఆర్ డి మహిళా దివ్యాంగుల సదస్సు హైదరాబాదులో నిర్వహించారు

## ఉత్సాహంగా హెూలీ సంబరాలు



**నల్లబెల్లి, నేటిధాత్రి:**

మండలంలో సోమవారం హెూలీ పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో యువతీ ,యువకులు, చిన్నారులు, పెద్దలు సైతం ఒకరినొకరు రంగులు పూసుకుంటూ ఎంతో ఆనందంగా ఆట పాటలతో హెూలీ పండుగను హుషారుగా ఎంతో ఉత్సాహంగా సంబరంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ తాము తీసుకున్న హెూలీ సెలబ్రేషన్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## ఆచార్య వ్యవహారాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిది



**రామడుగు, నేటిధాత్రి:**

అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని జాతీయ యువజన అవార్డు గ్రహీత, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అలువాల విష్ణు అన్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి పంచమ విశంతి వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 27న జరుపు కళ్యాణం కొరకు గోపాలరావుపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీల ఆడపడుచు అయినా శ్రీపద్మావతి దేవికి పట్టు వస్త్రాలు, సారే, ఓడిబియ్యం అమ్మవార్లకు, స్వామివారికి సమర్పించడం జరిగింది. ఈసందర్భంగా హరికి అత్తింటివారమూ సిరికి పుట్టింటి వారమూ అనే సనాతన ధర్మాన్ని పాటిస్తూ స్వామివారికి పట్టువస్త్రాలను ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి సత్యనారాయణచార్యులుకి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కొలిపాక మల్లయ్య, పద్మశాలి సంఘం నాయకులు సిరపురం సత్యనారాయణ, మోర బద్రేశం, కొలిపాక మల్లేశం, మచ్చ లచ్చయ్య, కొలిపాక నాగరాజు, రుద్ర నాగరాజు, స్వర్గం లక్ష్మీనారాయణ, అలువాల సుధాకర్, భూర్ల రాంచంద్రం, గాజుల కేశవులు, కొలిపాక రాములు, కొలిపాక పురుషోత్తం, సిరిపురం మధుసూదన్, ఐట్ల మల్లేశం, గోనె రమేష్, సిరిపురం నారాయణ, మచ్చ మనోహర్, కొలిపాక శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, ప్రవీణ్, పురుషోత్తం, చంద్రయ్య, నారాయణ, నల్ల అంజయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ నార్ల రమేష్, సభ్యులు దొనపాటి సీతారాంరెడ్డి, కాసారపు బుచ్చి రాములు, మల్లేశం, రామస్వామి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ రంగోలి ఆటలో చిన్ననాటి స్నేహితులు



**గణపురం, నేటిధాత్రి:**

గణపురం మండలంలో జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి చదివి 28 సంవత్సరాలు చానాకాలం తర్వాత కలుసుకున్నమిత్రులుఈరోజు హెూలీ ఆటపాటలతోఆడుకొని సంతోషంగా ఆడుకున్నారు. ఒక్కొక్కరు హెూలీ ఆడుతూ వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని సోమవారం హెూలీ వండగను మరువలేని రీతిలో జరుపుకున్నామని చిన్ననాటి స్నేహితులు అన్నారు

## శ్రీ రంగాపురం రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎంపీ రావుల



**వనపర్తి నేటిదాత్రి:**

వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారని మీడియా సెల్ ఇంచార్జి నందిమల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో రావుల కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారని అశోక్ తెలిపారు . జాతర సందర్భంగా ఆలయ పూజారులను శ్రీవారి సేవకులను సితార వెంకటేష్ కళాకారులను రావుల సన్మానించారని తెలిపారు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరంగాపురం ఆలయాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేయాలని కోరారు .భక్తులతో రావుల సరదాగా గడిపి మిఠాయిలు పంచా రని భక్తులు రావులతో సెల్ఫీలు దిగడానికి పోటీపడ్డారని అశోక్ తెలిపారు . రావుల వెంట బి ఆర్ ఎస్ నాయకులు కోళ్ల వెంకటేష్ రాజశేఖర్ ఎండి గౌస్ మాధవరెడ్డి అమరేందర్ కొత్తకోట బాలయ్య నాతమయ్య సందీప్ రెడ్డి ఉన్నారని అశోక్ తెలిపారు

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి విగ్రహాలు అందించిన కొప్పుల శంకరమ్మ లింగయ్య దంపతులు



**ఎండపల్లి, నేటిధాత్రి:**

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి విగ్రహాలు కావాలని తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి గౌడ్,బూసారపు రవి ,గొల్లపెల్లి శంకరయ్య, అమరగోండ దివాకర్ లు అడగగానే దేవుడిపై భక్తి ,నమ్మకంతో, వెంటనే స్పందించి 18000 రూపాయల విలువ గల విగ్రహాలు అందించిన శ్రీమతి శ్రీ కొప్పుల శంకరమ్మ, లింగయ్య (సింగరేణి) దంపతులకు గ్రామస్థులు, భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు. తెలుపుతున్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు

## గోటి తలంబ్రాలతో భద్రాద్రికి వచ్చిన భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ



**భద్రాచలం, నేటిదాత్రి:**

భద్రాచలం : ప్రతి నిత్యం ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో తరిస్తున్న నృసింహ సేవా వాహిని నేడు భద్రాద్రి రామయ్యకు గోటి తలంబ్రాలు ప్రతి సంవత్సరం హెూలీ పార్వదినాన ప్రతి గడప రామయ్య కళ్యాణం కొరకు ఈ తలంబ్రాలను రామ నామం చెపుతూ గోటితో వలిచి తేవడం ఆనవాయితీ ఈ సంవత్సరం అనేక మంది భక్తులు పాదయాత్రగా భద్రాద్రికి రావడం జరిగినది.రామయ్య సేవలో మనవంతు సేవలు అందించాలని నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో నడిచి వచ్చే భక్తులకొరకు అనేక ప్రాంతాలలో మజ్జిగ పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చడమే కాకుండా సుమారు రెండువేల మందికి అన్నప్రసాదాన్ని అందించి భక్తుల పాలిట పెన్నిధిగా నిలిచింది శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ రాముడు నడయాడిన ఈ పుణ్య భూమిలో రామ కార్యం కొరకు వచ్చే భక్తులకు మా వంతు సేవలందించడం మా అదృష్టంగా భావిస్తున్నామని ప్రతి హెూలీ పర్వదినాన మజ్జిగ మంచినీరు, పానకం, అన్న ప్రసాదం అందిస్తూ వస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు స్ప్రే చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

### బాధితుల ఆవేదన



**హసన్ పర్తి / నేటిధాత్రి :**
హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో కేతవరపు ప్రభాకర్ అనే రైతు కుటుంబానికి చెందిన వారి మొక్కజొన్న, మరియు వరి పంటలపై గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందుతో స్ప్రే చేశారు. దీంతో వారి మొక్కజొన్న వరి పంటలు ఎండి పోయాయని వారు రోదిస్తున్నారు. చేతికి వచ్చిన పంటను గడ్డి మందుతో స్ప్రే చేసి పంటలను నాశనం చేశారని ఎంతో పెట్టుబడి పెట్టి కష్టపడి సాగు చేసుకుంటే మా మీద ఇలా కక్షతో మమ్మల్ని నష్టం చేస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా వారు పోలీసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేడుకున్నారు తమకు వారి బంధువులపై అనుమానం ఉందని వ్యక్తం చేశారు తగిన న్యాయం చేయాలని వేడుకున్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలో ఆదివారం రోజున ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా ప్రారంభమైంది. నాలుగు రోజులు నిర్విరామంగా కొనసాగే ఈ వేడుకలో మొదటి రోజు పోచమ్మ తల్లి బోనాలతో మొదలు పెట్టడం జరిగింది. 5 సంవత్సరాలకు ఒకసారి గ్రామంలోని గౌడ కులస్తులు అందరూ కలిసి అంగరంగ వైభవంగా గొప్ప ఉత్సవంగా





జరుపుకొనే ఈ కార్యక్రమం ముదిగుంట గ్రామమంతా ఒక పండుగ వాతావరణాన్ని తలపిస్తుంది. ఎల్లమ్మ తల్లి కొలుపు వేడుకల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం నాడు గౌడ కుటుంబంలోని ప్రతి ఆడపడుచులు అందరూ కలిసి పోచమ్మ తల్లి బోనాలు ఎత్తుకొని మేళతాళాలతో డప్పు చప్పులతో పంబాల కళాకారులతో అమ్మవారికి మొక్కులు చెల్లించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి, అమ్మవారి కృపకు పాత్రులు కావడానికి, ఎక్కడెక్కడో దూర ప్రాంతాల్లో నివసించే వారంతా సొంతగూటికి చేరుకొని బంధుమిత్రులతో గౌడ కుటుంబాలన్నీ కలిసికట్టుగా ఈ ఉత్సవానికి ఆనందంగా హాజరయ్యారు. ఒగ్గు కళాకారులతో ఎల్లమ్మ తల్లి జీవిత చరిత్రను కథ రూపంలో ప్రజలందరికీ తెలియజేస్తూ ఉత్సవాన్ని మొదలుపెట్టారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనిఈ ఉత్సవాన్ని విజయవంతం చేసి ఎల్లమ్మ తల్లి కృపకు పాత్రులు కావాలని గౌడ సంఘ పెద్దలు కులస్తులు కోరారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి పవన్, ఉపాధ్యక్షులు కే రవిశంకర్ గౌడ్, హుస్సేన్, సంతోష్ యాదవ్, డి రవికుమార్, కోశాధికారి రామకృష్ణారెడ్డి, కార్యదర్శి శేఖర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు, జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ హోలీ వేడుకలు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, ఇందిరా పార్కు, వివేకానంద చౌరస్తా, పాలిటెక్నిక్ కళాశాల ముందు గల చత్రపతి శివాజీ చౌరస్తా నుంచి పొట్టి శ్రీరాములు చౌరస్తా వరకు భారీ ర్యాలీగా వెళ్లి హోలీ పండుగ పలువురు జర్నలిస్టులు , ఆటపాటల మధ్య ఆనంద కేలీలతో అందరిని ఆకట్టుకునే విధంగా స్నేహపూర్వకంగా జర్నలిస్టులు జరుపుకోవడం పట్ల పట్టణ ప్రజలు అభినందించారు, పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట జర్నలిస్టులు బారులు తీరి ప్రదర్శన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రజా వాగేయకారుడు కళాకారుడు కవి రాజారాం ప్రకాష్, తన ఆటపాటలతో జర్నలిస్టుల హోలీ ఉత్సవాలు పాల్గొని అందర్నీ ఆకట్టుకునే విధంగా ప్రదర్శన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాలనాయకులు పాల్గొన్నారు,

## బృందావనంలో వైభవంగా హోలీ వేడుకలు




**హనుమకొండ, నేటిధాత్రి:**
హనుమకొండ వడ్డేపల్లిలోని జి.ఎం.ఆర్ బృందావన్ అపార్ట్మెంట్లో సోమవారం హోలీ వేడుకలు అంబరాన్ని అంటాయి. చిన్నారులు, మహిళలు, పురుషులు,యువతీ,యువకులు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ , నీళ్ల చల్లుకుంటూ, రంగులతో కూడిన చిచ్చుబుడ్లను కాలుస్తూ ఆనందోత్సవాల మధ్య హోలీ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలంతా ఆనందంతో సామూహిక నృత్యాలు చేశారు. చిన్నారుల కేరింతల నడుమ అపార్ట్మెంట్ నివాసితులందరూ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో జి.ఎం.ఆర్ బృందావన్ అపార్ట్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోలి రవీందర్, కోట రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు పొ ల్సాని నిరంజని, కె. వంశీ, సహాయ కార్యదర్శి బూర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఎ పిఓకుశుభాకాంక్షలు తెలిపిన బంజారా నాయకులు

### హోలీ వేడుకలలో పాల్గొన్న భద్రాచలం బంజారా నాయకులు...



**భద్రాచలం, నేటిధాత్రి:**
బంజారాల సాంప్రదాయం అయినటువంటి పండక్కు బంజారా అందరూ కలిసి భద్రాచలం ఐటిడిఏ పి ఓ కు శుభాకాంక్షలు తెలియజేసినారు ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో బంజారాల సాంప్రదాయమైనటువంటి పండుగ కు బంజారా కుటుంబ సభ్యులతో కలిసి హోలీ వేడుకలలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ హోలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్పాయఅన్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హోలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందఅన్నారు, మన సాంస్కృతి సాంప్రదాయాలను పండగలు చాటి చెబుతున్నాయని పేర్కొన్నారు భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు హోలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను తమ ఆచార సాంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు, భద్రాచలం మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బంజారా సంఘ నాయకులు వి కృష్ణ నాయక్ బి కృష్ణ బి బన్సీలాల్ ఎల్ వెంకటేశ్వర్లు అర్ భాష బి గోవిందు బి వెంకటేశ్వర్లు మదర్ నాయక్ బి బిచ్చ బి తారాచంద్ జి రాందాస్ నాయక్ బి వీరన్న బి జుంకీలాల్ టి మోహన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## 50 రూపాయలకే కిలో బెల్లం విక్రయించాలి

**వనపర్తి నేటిదాత్రి:**
వనపర్తి పట్టణంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో పండుగల సందర్భంగా తెల్ల బెల్లం ప్రజలకు కిలో 50 రూపాయల విక్రయించాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ వర్తకులను కోరారు . ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ వర్తక సంఘంలో బెల్లం విక్రయాల గురించి తనిఖీ చేశామని తెలిపారు . తెల్ల బెల్లం అమ్మకాలు ప్రభుత్వం నిషేధించలేదని ఎవరైనా అమ్ముకోవచ్చని వర్తక సంఘం పేరుతో బెల్లం బయటి ప్రాంతాల నుంచి తెప్పించి చిన్న కిరాణా వ్యాపారులకు బెల్లం సరఫరా చేసి ప్రజలకు అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు . చేసుకుంటున్నారని తెలిపారు గతంలో వర్తక సంఘం పేరుతో బయటి ప్రాంతం నుంచి బెల్లం లారీ తెప్పించి కిరాణము వ్యాపారులకు అధిక ధరలకు విక్రయించాలని చూస్తే గతంలో ఎక్సైజ్ సీఐ సుభాష్ చంద్ర రావు లారీని సీజ్ చేశారని సతీష్ యాదవ్ గుర్తు చేశారు . అప్పట్లో అఖిలపక్ష ఐక్యవేదిక వర్తక సంఘంలో బెల్లం ఉన్నట్లు తెలిసి పోరాటం చేస్తే వర్తక సంఘానికి ఎక్సైజ్ శాఖ ఇలాంటి



అనుమతులు ఇవ్వలేదని సీఐ సుభాష్ చంద్ర రావు చెప్పారని సతీష్ తెలిపారు . ప్రతి కిరాణము షాపులో ప్రజలకు 90 కిలోల తెల్ల బెల్లం అమ్ముకోవచ్చని ఎక్సైజ్ అధికారులు చెప్పారని అన్నారు కొందరు కిరాణం వ్యాపారులు నల్ల బెల్లం పటికి నవ సాగరం సారా తయారు చేసే వారికి అమ్మకాలు జరపడంతో కొందరు కిరాణాము వ్యాపారులను బైండ్ వర్ చేశారని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. అధికారుల ను అడిగి తెల్ల బెల్లం విక్రయాలు జరిపామని వర్తకులు అన్నారని సతీష్ యాదవ్ తెలిపారు వనపర్తి లో తెల్ల బెల్లం అమ్మకాలు ఎవరైనా అమ్ముకోవచ్చునని పక్క జిల్లాలైన నాగర్ కర్నూల్ గద్వాల్ హైదరాబాద్ ప్రాంతాల్లో తెల్ల బెల్లం విక్రయాలు ఉన్నాయని వనపర్తి లో తెల్ల బెల్లం అమ్ముకొనుటకు అధికారులు ఇబ్బందుల కు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు వనపర్తి జిల్లాలో తెల్ల బెల్లం అమ్మకాలపై జిల్లా కలెక్టర్ ను ఎక్సైజ్ అధికారులకు అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇస్తామని సతిష్ యాదవ్ పేర్కొన్నారు తెల్ల బెల్లం అమ్మకాలపై ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని వర్తక సంఘానికి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని ఆయన డిమాండ్ చేశారు.

## నేతకాని కులంపై అనుచిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నేత గుమ్మడి కుమారస్వామి కులానికి క్షమాపణలు చెప్పాలి

- రాష్ట్ర నాయకులు జాడి నాగరాజు ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్, మండల అధ్యక్షుడు కొండ గొర్ల కోటేష్

**కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధత్రి:** నిన్న గోదావరిఖని ప్రెస్ మీట్లో మా కులం పై అనుచిత వాఖ్యాలు చేస్తూ, అధికార పార్టీ బలుపు తో మా నేతకాని కులాన్ని నీతి, జాతి లేని కులమంటూ, పొగరు పట్టిన మాటలు మాట్లాడిన కాంగ్రెస్ నేత గుమ్మడి కుమారస్వామి వాఖ్యాలను ఖండిస్తున్నామని, మా కులాన్ని అవమానించినందుకు అతనిపై కేసు పెట్టి జైల్లో వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని జాడి నాగరాజు ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ నేతకాని ఒక ప్రకటనలో తెలిపారు. మా కులస్థులు తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారని , అందుకే అపట్లో మా కులానికి కెసిఆర్ గాఎమ్మెల్యే , ఎంపీ టికెట్లు ఇచ్చారని అన్నారు. తెలంగాణ ఓయూ జేఏసీ చైర్మన్గా ముందుండి తెలం గాణ ఉ ధ్యమాన్ని నడిపించిన దుర్గం భాస్కర్ మా కులం వారని మీకు తెలియదా ?. తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న రామటెంకి



శ్రీకాంత్ గారిది మా కులం అని నీకు తెలియదా?.
రాష్ట్ర రాజధాని వేదికగా ఉద్యమాల్లో ఓయూ ప్రొఫెసర్ జాడి మురళీధర్ గారు, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య , గోమస శ్రీను, గోగు సుధాకర్ దుర్గం సారయ్య గార్లు వీళ్లంతా ఉద్యమం లో పాల్గొన్నది మీకు కనపడలేదా, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నది మీకు తెలియదా అని ప్రశ్నించారు. ఓట్లకు మాత్రమే మా కులాన్ని ఉపయోగించుకుంటూ, పదవులు మాత్రం మీరు అనుభవిస్తున్నారు. ఉద్యమాల్లో అందరం చేసిన మేము మాత్రమే ఉన్నామని ఆర్థిక, రాజకీయ అహంకారం తో, మా కులాన్ని వెనక్కి నెట్టి వేస్తూ, చివరకు మా కులాన్ని అవమానిస్తావా? ఖబడ్దార్ గుమ్మడి కుమార స్వామి మా నేతకాని కులానికి బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి, కరీంనగర్ మహబూబాద్ జిల్లాలలో అత్యధికంగా ఉన్న మా కులస్థులకు ఓటు తో మీకు తగిన బుద్ధి చేపుతామని, మిమ్మలని మా విధుల్లో తిరగనియ్యమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండగొర్ల కోటేష్, జాడి లక్ష్మీనారాయణ, దుర్గం సురేందర్, జాడి సోమయ్య, రామటంకి దామోదర్, జాడి వినయ్ ,జిమ్మిడి పూలమ్మ, జాడి భాగ్యలక్ష్మి, రితీష్, జాడి వినయ్, దుర్గం సురేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## చల్లా నివాసంలో హోలీ సంబరాలు

**పరకాల, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ సందర్భంగా కుటుంబ సభ్యులతో,బి.ఆర్.ఎస్.నాయకులతో కలిసి హనుమకొండలోని వారి నివాసంలో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సహజ సిద్ధమైన రంగులతో పండుగ జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఈ హోలీకి అందరి కుటుంబాల్లో సంతోషాలు వెల్లివిరియాలని చల్లా ధర్మారెడ్డి ఆకాంక్షించారు. కెమికల్స్ కలిగి ఉన్న రంగులను హోలీ పండుగ సందర్భంగా వాడటం వల్ల ఆరోగ్యానికి హానికరం అని సూచించారు. హోలి పండుగ అన్ని వర్గాల ప్రజలు కలిసి



మెలిసి సంతోషంగా సాగాలన్న సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని.. కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలన్నారు. ఈ వేడుకల్లో బి.ఆర్.ఎస్.నాయకులు గురిజాపల్లి ప్రకాష్ రావు, నేతాని శ్రీనివాస్ రెడ్డి,దురిశెట్టి చంద్రమౌళి(చందు),సూదాటి వెంకటేశ్వర రావు,చింతం సదానందం,ఎండి జాకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ దేశ రాష్ట్రవ్యాప్తంగా కుల మతాలకతీతంగా వివిధ రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలిసి జరుపుకుంటున్నారు చిన్న పెద్ద తేడానే లేకుండా అధికారులు అనధికారులు ప్రజలు ప్రతి ఒక్కరు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యాదర్శి గుర్రపు రాజేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మదు వంశి క్రిష్ణ జిల్లా నాయకులు చిలుకల రాయకొంరు ఏవైయస్ మండల కమిటీ నాయకులు గుర్రపు రాజమౌళి కనకం తిరుపతి మైదం మహేశ్ పుల్యాల సురేష్ కట్కూరి రమేష్ కట్కూరి రాజేందర్ పాముకుంట్ల చందర్ ఏకు కిషన్ ముత్యాల మొగిలి వివిధ సంఘాల, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

- సొంత ఖర్చులతో నిర్మించిన గ్రామ ముఖ ద్వారం ప్రారంభించిన సాన యాదిరెడ్డి
- ఎడ్ల బండ్ల పోటీలు ప్రారంబించిన నిర్వాహకులు
- చలివేంద్రం,మజ్జిగ పంపిణీని ప్రారంభించిన జనం కోసం స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థ

**ఎండపల్లి, నేటిధాత్రి:**
ఎండపల్లి మండలంలోని గుల్ల కోట గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం కార్యక్రమం సంధ్యాకాల సమయంలో జరగనుంది, గ్రామానికి ముఖద్వారం నిర్మించాలని గట్టి నిర్ణయంతో సుమారుగా 14 లక్షలతో తన తల్లి తండ్రి సాన లక్ష్మమ్మ గోపయ్య జ్ఞాప కార్థం నిర్మించినటువంటి కమాన్ ముఖ ద్వారం దాత శ్రీ సాన యాదిరెడ్డి నేడు ముఖ ద్వారం ప్రారం భించారు, సొంత ఖర్చులతో నిర్మించిన టువంటి పాదయాత్ర రెడ్డికి గ్రామస్తు లు అభినందనలు తెలిపి కృతజ్ఞతలు తెలుపుతున్నారు అలాగే, గ్రామానికి ఎన్నో రకాల సేవలు అందిస్తున్న,నేడు వేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాలు కు విచ్చేస్తున్న భక్తులకు అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సాన యాదిరెడ్డి రెడ్డికి గ్రామస్థులు ,అభిమానులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు, వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు జనం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు లింగంపల్లి చందు, దాతల సహకారంతో గత 15 సంవత్సరాలుగా చలివెంద్రం, మరియు మజ్జిగ పంపిణీని ఉచితంగా



భక్తులకు అందించడం పట్ల భక్తులు, జనం కోసం స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థ కు కృతజ్ఞతలు తెలుపుతూ,సంతోషం వ్యక్తం చేస్తున్నారు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు ఎడ్లబండ్ల పోటీలు ప్రారంభం సుమారుగా గుల్లకోట గ్రామంలో గత 27 సంవత్సరాలుగా ఎడ్లబండి పోటీలు నిర్వహిస్తున్నారు, నేడు జరిగే ఎడ్లబండ్ల పోటీలకు చుట్టుపక్కల ప్రాంతాలు ఉండే కాకుండా, వివిధ జిల్లాల నుండి, సుమారుగా 27 మంది పాల్గొనడం జరిగింది, వీటిలో దాతల సహకారంతో బహుమతులు అందించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు, మొదటి బహుమతిగా పావు తులం బంగారం దాత సింహాచలం జగన్, ద్వితీయ బహుమతి 10 తులాల వెండి దాతలు భూసారపు రవి, గొల్లపల్లి శంకరయ్య, తృతీయ బహుమతి 5 తులాల వెండి దాత దావుల గౌతం, వంశిలు దాతలు గా నిలిచారు.అలాగే గత కొన్ని సంవత్సరాలుగా కనీవినీ ఎరగని రీతిలో ఈ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు జరగడం ,ఎంతో మంది భక్తులు పాల్గొనడం ,పలువురిని ఆకట్టుకుంది, ఎడ్ల బండ్ల పోటీల విజేతల వివరాలు ప్రకటించాల్సి ఉంది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాన మారుతి,ఉపాధ్యక్షులు గుండ గంగయ్య కోశాధికారి రేణిగుంట శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి బుర్ర సాయి కుమార్,మరియు తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిసగోని సత్యం, గౌడ్,భక్తులు ,గ్రామ ప్రజలు.పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన గాలి జనార్ధన్ రెడ్డి

### పార్టీని విలీనం చూస్తూ ప్రకటన

**నేటిధాత్రి, డెస్క్ :**
మూడోసారి అధికారం దక్కించుకోవాలని బిజెపి..లోక్ సభ ఎన్నికల్లో పక్కా వ్యూహంతో అడుగులేస్తోంది. ఈ క్రమంలో పలువురు ముఖ్య నేతలను పార్టీలో చేర్చుకుంటున్నారు. ఇప్పటికే పలువురు ఇతర పార్టీల నాయకులు బిజెపిలోకి వెళ్లి కండువా కప్పుకున్నారు. తాజాగా కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి సొంత గూటికి వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం మల్లేశ్వరంలోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర నేతల సమక్షంలో గాలి జనార్ధన్ రెడ్డి కమలం పార్టీలో చేరబోతున్నానని వెల్లడించారు. తన పార్టీ.. కల్యాణ రాజ్య ప్రగతి పక్ష(కేఆర్పీపీ)ని బిజెపిలో విలీనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తనతోపాటు పార్టీ నేతలంతా బిజెపిలో చేరుతారని చెప్పారు. ఇటీవల ఢిల్లీలో హోంమంత్రి అమిత్ షాని కలిశారు. ఈ సందర్భంగా బిజెపిలో తన పార్టీ విలీన అంశంపై అమిత్ షాతో ఆయన చర్చించినట్లు తెలుస్తోంది. బిజెపికి బయట



నుంచి మద్దతు ప్రకటించడం కంటే పార్టీని విలీనం చేయడానికి నేతలంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారని గాలి జనార్ధన్ రెడ్డి తెలిపారు. బిజెపి అనేది మా రక్తంలోనే ఉందని.. మళ్లీ పార్టీలో చేరి సాధరణ కార్యకర్తగా పని చేస్తానన్నారు.
మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అయ్యేందుకు తాము కృషి చేస్తామని ఆయన చెప్పారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి




**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాలమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ తండ్రి సారయ్య అనారోగ్య కారణంగా చనిపోగా వారి కుటుంబాన్ని మరియు నవాబుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తీగల సారయ్య కోడలు అనిత మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య యూత్ నాయకులు సురేష్ చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్ గోల్కొండ నాగరాజు నవాబుపెట ఎంపీటీసీ సర్వ శరత్ గ్రామ శాఖ అధ్యక్షులు సాదా రమేష్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సమ్మయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

▶▶వచ్చే జూలై నుంచి హెల్త్ ప్రొఫైల్

▶▶సన్మాన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. హైదరాబాద్ లోని ఆర్టీసీ కళాభవన్‌లో మంథని వైదిక సంస్థ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబుకు సత్కార్ సభ జరిగింది. ఈ సభలో మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొ÷ల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.
ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన సన్మాన సభలో రాజకీయాల్లో ఎలా ఎంట్రీ ఇచ్చారో కూడా మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. తన తండ్రి శ్రీపాదరావు మరణం తర్వాత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. తన తల్లి జయశ్రీ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. 25ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించినట్టు చెప్పారాయన. కాంగ్రెస్ పార్టీలో సేవలు అందించాలంటే చాలా సహనం ఉండాలని.. మంథని ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం... తనకు గన్‌మెన్‌ను తొలగించినా.. భయపెట్టే ప్రయత్నం చేసినా.. వెనకడుగు వేయలేదన్నారు. హంగూ ఆర్భాటాలకు పోకుండా సాధారణ వ్యక్తిగానే పనిచేశానని చెప్పారు. హౌస్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ కిషన్‌రావు, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ అధ్యక్షుడు వి. నాగభూషణం, నడిపెల్లి వేణుగోపాల్‌రావు, ఇనుగాల భీమారావులు మంత్రికి జ్ఞాపిక అందజేసి సత్కరించారు. సభలో మాజీ ఎంపీ సుగుణకుమారి, వైదిక సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యేల కోసం ఎమ్మెల్యేల క్వార్టర్లలోని డిస్పెన్సరీల తోపాటు అన్ని ఆసుపత్రుల్లో చికిత్సకు అనుగుణంగా మెడిసన్ సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యేలు రాజేశంగౌడ్, ఆంజనేయులు, సత్యనారాయణ గౌడ్‌తో పాటు పలువురు ఆదివారం మంత్రిని ఆయన ఆఫీసులో కలిశారు. మెడిసిన్ సరఫరాలో కొరతను తీర్చాలని కోరారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు వెంటనే స్పందించారు. మెడిసిల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

# ఎన్నికల ప్రచారంలో ఇక రాజధాని రగడ !

**నేటిధాత్రి, డెస్క్ :**
మనకు గుండెకాయ ఎలాంటిదో రాజధాని అన్నది కూడా అలాంటిదే. వెసలుబాటు కోసం కాలానుగుణంగా అక్కడోచోట, ఇక్కడో చోట రాజధాని పెట్టుకుని కార్యకలాపాలు నడుపుకుని ఉండవచ్చు. కాన రాజధాని మాత్రం ఒక్కటే అన్నది గుర్తించాలి. ఏ దేశానికైనా..అలాగే ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉండాలి. ఉంటుంది కూడా..ఎక్కడో ఒకచోట అవకాశాలను బట్టి అదికూడా వాతావరణాల కారణంగా రెండో రాజధాని ని కేవలం సమావేశాల కోసం ఏర్పాటు చేసుకుంటారు. రాజధాని అంటే అది గుండెకాయ లాంటిది. కానీ ఖర్మమేంటో కానీ ఎపికి ఇప్పుడు రాజధాని అన్నది లేకుండా పోయింది. అదే ఇప్పుడు ఎన్నికల్లో ప్రధాన ఎజెండా కాబోతున్నది. దీనిని ఎన్‌డిఎ కూటమి బలంగా చాటబోతున్నది. గత ఐదేళ్లలో సిఎం జగన్ రాజధాని అన్నది లేకుండా పాలన చేశారు. మూడు రాజధానులు అంటూ నాన్చారు. జగన్‌కు అనేక ఆలోచనలు ఉండవచ్చు. కానీ అవన్నీ అభివృద్ధికి దోహదం చేసేవిగా ఉండాలి. అలాచేసివుంటే ఇవాళ జగన్ నాయకత్వం మరింత బలోపేతం అయ్యేది. రాజధాని తాను అనుకున్నట్లుగా విశాఖకు తరలించి, కేంద్రంతో మాట్లాడుకుని దానినే రాజధాని చేసినా మంచి పేరు వచ్చి ఉండేది. కానీ ఆలాకూడా చేయలేదు. ఐదేళ్లుగా అమరావతి రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించు కోలేదు. పోలీస్ జులుంతో వారిని అణచి వేశారు. ఇప్పుడు వారంతా ఎన్నికల్లో పాల్గొనేందుకు తమ అమరావతి ఉద్యమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. ఓ వైపు అమరావతినే కొనసాగించాలని భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లుగా చేస్తున్న ఆందోళనకు విరామం ప్రకటించారు. గత ఐదేళ్లలో సిఎం జగన్ అడుగడుగునా నిబంధనల పేరుతో వారి ఆందోళనలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పాదయాత్రలను చేసిన సిఎం జగన్ ఆనాటి సంగతులను మరచి రైతులను అడ్డుకున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అలాగే రాజధానిపై రైతులు ఆవేదనను అర్థం చేసుకుని తప్పులు సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. ఈ క్రమంలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ఇది రాష్ట్ర వ్యవహారంగా చెప్పి తప్పించు కుంది. అంతో ఇంతో రాజధాని కోసం కృషి చేసిన టిడిపిని అదేపనిగా విమర్శించడమే లక్ష్యంగా మంత్రులు, సిఎం పనిగా పెట్టుకున్నారు. అమరావతి ఉద్యమాన్ని టిడిపి నడిపిస్తున్న ఉద్యమంగా చూపి తప్పించుకున్నారు. ఈ వ్యవహారం రేపటి ఎన్నికల్లో తప్పకుండా ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు. అధికారంలోకి వచ్చిన జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకుని వచ్చి..తాను పట్టిన ఎపికి మూడు రాజధానులంటూ నిప్పు రాజేశారు. ఈ క్రమంలో ఏపీ రాజధాని విభజన వ్యవహారం చిచ్చు రాజేసింది.నిజానికి విశాఖపై మక్కువతోనే ఈ తతంగం అంతా నడిపించారన్నది సుస్పష్టం. మూడు రాజధానులు చేస్తున్నాం అన్న ప్రకటన చూసి అంతా ముక్కున వేలేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యవహారంలో వైసిపి అభాసు పాలయ్యింది. సిఎం జగన్ తీరును తప్పు పట్టారు. మూడు ప్రాంతాలకు న్యాయం చేస్తాం అంటూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు చూసి నవ్వుకున్నారు. ఏ ప్రాంతానికి అయినా న్యాయం చేయడం వేరు..రాజధాని ఒక్కటే ఉండడం వేరన్న స్పృహలో వైకాపా నేతలు కాని, నాయకుల కానీ లేకుండా పోయింది. నిజానికి రాజధాని ఏర్పాటు...







అభివృద్ధి యావత్తూ దానిచుట్టూ పరిభ్రమించాలి. నిరుద్యోగులకు బాసటగా నిలవాలి. కానీ ఎపిలో వైకాపా అధికారంలోకి రాగానే రాజధాని విషయంలో గందరగోళం రేపింది. దీంతో రెండేళ్లుగా దీనిపై ఆందోళనలు..కోర్టులు.. నాయకుల చుట్టూ వ్యవహారం తిరుగుతూ సమస్య మరింత జటిలంగా మారింది. ఈ క్రమంలో కేంద్రం కూడా నిమ్మకు నీరెత్తిన ట్లుగా వ్యవహరించింది.. అయోధ్య రామాలయ సమస్య తీరినా ..ఈ సమస్య తీరేలా కనిపించలేదు.
రాజధాని ఒక్కటే...అది విశాఖ మాత్రమేనని వైసీపీ ప్రభుత్వం నిర్ణయించినా అదికూడా నెరవేర్చుకోలేక పోయింది. విశాఖపట్నాన్నే పూర్తి స్థాయి రాజధానిగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆ పని చేసినా బగుండేది. కానీ అలా కాకుండా తప్పించుకునేందుకు మూడు రాజధానులు అంటూ మెలికలు పెట్టి కాలయాపన చేసింది. విపక్షంపై దుమ్మెత్తి పోసి కాలం గడిపింది. దీనికి ఎన్నికల్లో సమాధానం చెప్పేందుకు స్పష్టమైన కారణం లేదు. రాయలసీమకు న్యాయ రాజధాని ఇచ్చేశామని, కర్నూలులో అది ఉంటుందని చెప్పుకున్నారు. అలాగే అమరావతిని అక్కడే ఉంచుతున్నాం.. దాని అభివృద్ధికి ఢోకా లేదన్నారు. అమరావతిని కదపట్లేదు అంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం మాటల గారడిగానే.. మాయ మాటలుగానే మిగిలిపోయాయి. నిజానికి ఈ మూడు రాజధానుల ముచ్చట వెనక పెద్ద మతలబు ఉండివుంటుంది. అందుకే తాను పట్టిన కుందేటికి మూడే కొమ్ములు అన్న చందంగా మూడురాజధానుల వ్యవహారం నడిపించారు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రజలు మాత్రమే గందరగోళానికి గురయ్యారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును సాకుగా చూపి ప్రజామద్దతు మాకే ఉంది..ఏమైనా చేస్తాం.. చెల్లుతుందన్న భావనలో పాలకులు ఐదేళ్ల పాటు కాలయాపన చేశారు. దీనికి వారిచ్చే సమాధానం ప్రజలు ఆమోదించేదిగా లేదు. పేరుకు మూడు రాజధానులని చెబుతున్నప్పటికీ... అభివృద్ధి వికేంద్రీకరణ అని చెబుతున్నప్పటికీ.... రాజధానిని విశాఖకు మార్చాలన్నది ప్రభుత్వ ధృడ సంకల్పంగా మేరకు అయినా సాగివుంటే మంచి ఫలితం వచ్చేది. సముద్రతీరం కలిగి, ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖకు తొలినాళ్లలోనే రాజధాని తరలించివుంటే ఈ ఐదేళ్ల విశ్వాఖ రాజధాని హంగులను సంతరించుకుని ఉండేది. రాజధాని విశాఖ అంటే వ్యతిరేకత వస్తుంది కాబట్టే.. మూడు రాజధానులు అనే మాటను ప్రభుత్వం తెరపైకి తీసుకుని వచ్చిందని కొందరు చెబుతున్నారు. ప్రభుత్వం సృష్టించిన అమోయమయ సునామిలో పడి ఇప్పుడు రాజకీయ నేతలు విమర్శలు ప్రతి విమర్శలు చేస్తున్నారు. బిజెపి,టిడిపి,కాంగ్రెస్, కమ్యూనిస్టులు అంతా కూడా అమరావతిని తరలించవద్దని ప్రజలకు మద్దతుగా పోరాడాయి. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం ద్వారా ఓ ఉన్నత లక్ష్యాన్ని విస్మరించింది. మంత్రులు, అధికార పార్టీ నాయకులు తమ ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం రేపారు. ఈ క్రమంలో ఐదేళ్లపాటు ప్రచారంతో రాజధాని మరుగున పడింది. మరి రేపటి ఎన్నికల్లో జగన్ చెప్పే మాటలను ప్రజలు ఎలా తీసుకుంటాన్నది చూడాలి.

# తెలంగాణలో పెరుగుతున్న ఎండలు..

## మరో ఐదురోజులు ఇదే పరిస్థితి..!



**నేటిధాత్రి, డెస్క్ :**
రాష్ట్రంలో ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలు దాటాయి. రాత్రి పూట 26 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. సోమవారం మధ్యాహ్నం వరకు నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 41.1, డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఆ తర్వాత నిజామాబాద్ మోర్తాడ్‌లో 41 డిగ్రీలు, ఆసిఫాబాద్ (కుమ్రంభీం) 40.9, చాప్రాలా (ఆదిలాబాద్) 40.8, రైనిగూడెం (సూర్యాపేట) 40.7, కోరట్‌పల్లి (నిజామాబాద్) 40.7, వడ్డేమాన్ (మహబూబ్‌నగర్) 40.6, దస్తూరాబాద్ (నిర్మల్) 40.6, ఆదిలాబాద్ 40.5, సిరికొండ 40.5, డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ తెలిపింది.
రాబోయే రోజులు ఉష్ణోగ్రతలు మరో రెండు మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉదయం సమయంలో స్వల్పంగా ఆకాశం మేఘావృతమై ఉంటున్నది. మధ్యాహ్నం వరకు ఎండ దంచికొడుతున్నది. ఇక హైదరాబాద్‌లోనూ వచ్చే రాగల ఐదురోజులు ఎండ తీవ్రత కొనసాగు అవకాశం ఉందని.. ఉదయం సమయంలో పొగమంచు పరిస్థితులుంటాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారి శ్రావణి తెలిపారు. రాత్రిపూట 25-26 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏప్రిల్ రెండో వారం నుంచి ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని.. ఏప్రిల్, మే మాసాల్లో వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు

▶▶మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ కోసం వేట

▶▶అమెనికాలో ఉన్న మాజీ అధికారి

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలుగు రాష్ట్రాల్లోపెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కీలక విషయం బయటికొస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విషయాలను రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే ఈ వ్యవహారంలో ఏ1 నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు కోసం పోలీసులు వెతకడం మొదలుపెట్టారు. ఆయన అమెరికాలో ఉండటంతో పోలీసులకు ఒకింత కష్టమైంది. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో బిగ్ అప్డేట్ వచ్చినట్లుగా తెలిసింది. ఈ కేసు వ్యవహారంలో ప్రభాకర్ రావు పోలీసు ఉన్నతాధికారికి టచ్‌లోకి వచ్చినట్లుగా సమాచారం. అమెరికా నుంచి ఓ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావు కాల్ చేసినట్లు తెలుస్తోంది. క్యాన్సర్ చికిత్స కోసం తాను అమెరికాకు వచ్చానని.. జూన్ లేదా జులైలో తిరిగి హైదరాబాద్ వస్తానని ఫోన్‌లో చెప్పారని తెలుస్తోంది. ఆ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావుకు మధ్య జరిగిన సంభాషణ ఇప్పుడు లీక్ అయ్యింది. 'ఇప్పుడు ప్రభుత్వం చెబితే మీరు ఎలా పనిచేస్తున్నారో అప్పుడు మేం కూడా ప్రభుత్వం చెబితే పనిచేశాం. ఎంతైనా మనం పోలీసులం.. మనం.. మనం ఒకటి. మా ఇళ్లల్లో ఎందుకు సోదాలు చేస్తున్నారు..?' అని సదరు ఉన్నతాధికారిని ప్రభాకర్ రావు ప్రశ్నించారు. దీంతో ఆయన చెప్పిన మాటలన్నీ విన్న ఆ ఉన్నతాధికారి.. 'మీరు ఏదైనా చెప్పదలుచుకుంటే అధికారిక మెయిల్‌కు పూర్తిగా సమాధానం రాసి పంపండి' అని బదులిచ్చారు. దీనికి స్పందించని ప్రభాకర్ రావు ఫోన్ చేయడం గమనార్హం. కాగా.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌పై కేసు నమోదైన తర్వాత.. తిన్నగా ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్ ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిగ్గు తేలింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు.. డిస్కుల నుంచి సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నారు. విపక్ష నేతలు, అధికారులు, ఇతరుల ఫోన్లను అనధికారికంగా ట్యాపింగ్ చేయడానికి ప్రభాకర్‌రావు ఆదేశాలే కారణమని భుజంగరావు, తిరుపతన్న వాంగ్మూలమిచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం వెనక బీఆర్ఎస్‌కు చెందిన ఓ కీలక నేత ఉన్నట్లు విచారణలో తేలిపోయింది. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు కీలక నిందితులు విచారణలో చెప్పిన పేరు ప్రభాకర్‌రావు. ఆయన ఆదేశాలతో విపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది. ప్రభాకర్‌రావు కూడా పాత్రధారి అని దర్యాప్తు అధికారులు ఖరారు చేశారు. సూత్రధారులు ఎవరనేది తెలియాలంటే ప్రభాకర్‌రెడ్డి అరెస్టు కావాల్సిందేనని చెబుతున్నారు. ఆయనను విచారిస్తే ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ల ట్యాపింగ్ చేశారో స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. ప్రధాన సూత్రధారులకు వ్యతిరేకంగా కేసు బలంగా ఉండాలంటే ప్రభాకర్‌రావు వాంగ్మూలం కీలకమని న్యాయనిపుణులు చెబుతున్నారు.

## సొంతపార్టీలోకి రావడం

# ఆనందంగా ఉంది

## సొంతపార్టీలోకి రావడం ఆనందంగా ఉంది

**బెంగళూరు, నేటిధాత్రి:**
సొంత ఇంటికి వచ్చినంతగా ఆనందంగా ఉందని మాజీమంత్రి గాలి జనార్ధన్ రెడ్డి అన్నారు. బిజెపిలో చేరిన గాలి, మోడీ మరోమారు ప్రధాని కావడం లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. బీజేపీలో చేరాలని మంచి నిర్ణయం జనార్దన్ తీసుకున్నారు. తిరిగి సొంత పార్టీలోకి రావడం ఆనందంగా ఉంది. దేశంలో మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేందుకు తనవంతుగా సహకారం అందిస్తా. బీజేపీలోకి ఎలాంటి షరతులు లేకుండా వచ్చా. పార్టీలో తనకు ఎలాంటి పదవి వద్దు. పార్టీ విలీనం చేసే ముందు కార్యకర్తల అభిప్రాయం తీసుకున్నా. అండగా ఉంటారని హామీ ఇచ్చారు. బీజేపీ తనకు తల్లి వంటిది అని' గాలి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఆయన పార్టీలో చేరడంతో బీజేపీ బలోపేతం అయ్యింది. జనార్దన్ సతీమణి, అతని స్నేహితులు బీజేపీలో చేరడం శుభపరిణామం. ఇది కర్ణాటక బీజేపీకి కలిసి వస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 28 సీట్లను బీజేపీ గెలుస్తుంది. జనార్దన్‌ను హృదయ పూర్వకంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నా అని సీనియర్ నేత యడియూరప్ప అభిప్రాయ పడ్డారు.
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు జనార్దన్ రెడ్డి బీజేపీని వీడి కర్ణాటక రాజ్య ప్రగతి పక్ష పార్టీని ఏర్పాటు చేశారు. గంగావతి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు. లోక్ సభ ఎన్నికలకు ముందు పార్టీని బీజేపీలో విలీనం చేశారు. యడియూరప్ప కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జనార్దన్ రెడ్డి మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత మైనింగ్ కుంభకోణంలో జనార్దన్ రెడ్డి జైలుకు కూడా వెళ్లి వచ్చారు.
లోక్ సభ ఎన్నికల వేళ కర్ణాటకలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక రాజ్య ప్రగతి పక్ష పార్టీ భారతీయ జనతా పార్టీలో విలీనం అయ్యింది. కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర సమక్షంలో పార్టీని విలీనం చేస్తున్నట్టు మైనింగ్ వ్యాపార దిగ్గజం గాలి జనార్దన్ రెడ్డి ప్రకటించారు. ఆయనతోపాటు భార్య అరుణ లక్ష్మీ బీజేపీలో చేరారు. లోక్ సభ ఎన్నికల వేళ కర్ణాటకలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక రాజ్య ప్రగతి పక్ష పార్టీ భారతీయ జనతా పార్టీలో విలీనం అయ్యింది. కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర సమక్షంలో తన పార్టీని విలీనం చేస్తున్నట్టు మైనింగ్ వ్యాపార దిగ్గజం గాలి జనార్దన్ రెడ్డి ప్రకటించారు.

# హోళీ పండగతో వసంతాగమనం

## రంగులు చల్లుకోవడలో ఆనందం



**హైదరాబాద్, నేటిధాత్రి:**
వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోళీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోలీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోళీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోలీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందు తుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణుడు జన్మించిన మధురలో ఈ హోలీ పండుగను 16 రోజుల పాటు జరుపుకుంటారు. ఉత్తర భారతంలో హోలీ నాడు భంగు అనే మత్తు పానీయాన్ని సేవించడం కూడా ఆనవాయితీగా వస్తున్నది. మన్మధుడి మరణాన్ని కూడా కామదమనంగా భావిస్తారు. మొత్తంగా రకరకాలుగా ఆనవాయితీలు ప్రాంతాన్ని బట్టి ఉన్నాయి. వీటిని ఆచరిస్తూ రంగుల పండగను జరుపుకోవడం వస్తోంది.
రంగుల పండుగ హోలీ వచ్చేసింది. గురువారం దేశవ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు సహజసిద్ధ రంగులనే వాడాలని జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేపట్టింది. కృత్రిమ రంగులతో ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించింది.

# ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడిగా బాబూమోహన్



**హైదరాబాద్, నేటిధాత్రి:**
ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్‌ను ఆ పార్టీ అధినేత కేఏ పాల్ నియమించారు. బాబూ మోహన్ కొద్ది రోజుల క్రితమే ప్రజా శాంతి పార్టీలో చేరారు. బిజెపి పార్టీ పెద్దల వైఖరిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పార్టీ తనని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బాబూ మోహన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరకు ఆయనకు అందోల్ నుంచి బీజేపీ టికెట్ ఇచ్చింది. ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దామోదర రాజనరసింహ చేతిలో ఘోరంగా ఓటమి చెందారు. బీఆర్ఎస్ నుంచి చంటి క్రాంతి కిరణ్ రెండో స్థానంలో నిలువగా బాబూ మోహన్ మూడో స్థానానికే పరిమితమయ్యారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన వరంగల్ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి బిజెపి నిరాకరించింది. దీంతో ఆయన ప్రజాశాంతి పార్టీలో చేరారు. ఆయన వరంగల్ నుంచి ఎంపిగా పోటీ చేసే అవకాశం ఉంది.

# రాజధాని పేరుతో విశాఖలో గందరగోళం

▶▶విశాఖ చుట్టూ భూముల ధరలకు రెక్కలు

▶▶రియల్ ఎస్టేట్ వ్యవహారాలతో నిత్యం హడావిడి

**నేటిధాత్రి, డెస్క్ :**
అమరావతిలో భూముల పేరుతో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగింది కనుక..రాజధానిని వైజాగ్‌కు మార్చాలన్న జగన్ ఆలోచన వెనక కుట్ర దాగి ఉందన్న ఆరోపణలు ఊపందుకున్నాయి. విశాఖలో బలవంతంగా భూములు లాక్కున్నారన్న వార్తలు ఇప్పుడు మెల్లగా బయటకు వస్తున్నాయి. ఇటీవల అక్కడ చేస్తున్న కార్యకలాపాలు, వ్యవహారాలు అన్నీఅ భూమి చుట్టే తిరుగు తున్నాయి. మంత్రులు విశాఖ జపం చేసారు. విశాఖలో సముద్రతీరం, ఎయిర్‌పోర్టు, పెద్ద సిటీ కావడం, అక్కడ ఐటి అభివృద్ధికి అవాకాశాలు ఉండడం వంటివి కూడా జగన్ ఆలోచనకు ప్రేరేపితం కావచ్చు. కృష్ణానది వరదలతో రాజధాని ప్రాంతంలోకి నీరు చొరబడిందని, కొండవీటి వాగు ముంపు ఉందని,ఈ నేపథ్యంలో రాజధాని మార్పుపై చిచ్చు రేపారు. ఆనాటి ప్రభుత్వంలో వారికి వున్న పలుకుబడితో డి పట్టా భూములు, లంకలూ చేజిక్కించుకున్నారన్న ఆరోపణలూ వచ్చాయి. అమరావతిలో వారు లబ్ది పొందారు కనుక ఇప్పటి అధికార పార్టీ నేతలకు, అనుయాయులకు మేలు చేకూర్చడానికే ఈ తాజా తతంగమని అందరూ అనుకున్నారు. పనిలో పనిగా టిడిపి వెనకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులనూ దెబ్బ తీసే లక్ష్యమూ వుండొచ్చు. రాజధాని అన్నది రాష్ట్రానికి పాలనా కేంద్రంగా భాసిల్లాలి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేశంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానుల ప్రకటన అంశాన్ని మంత్రులు, ముఖ్యులూ పదేపదే లేవనెత్తడం వెనుక ఆంతర్యం ఏమిటన్నది చర్చ చేయాలి. రాజధానిని తరలించే కుట్రలో భాగంగానే ఆ ప్రాంతంలో వరద ముప్పును పెంచేందుకు ప్రయత్నించారని టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ నేతలూ ఆరోపించారు. దీంతో రాజధాని రగడ మరింత రాజకీయ రంగు పులుముకుంది. రాజధాని విషయంలో వైసిపి పట్టుదల వెనక ఉన్న రహస్యం కూడా బట్టబయలు కావాల్సి ఉంది. అమరావతిపై తాజాగా నీలినీడలు అలుముకోవడంతో విశాఖలో సందడి మొదలైంది. కొందరు అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వారి అనుయాయులు ఆయా గ్రామాల్లోని పెద్దలకు ఫోన్లు చేసి రైతులతో మంతనాలు సాగించారు. గతంలో డబ్బు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోనివారు ఆయా భూ యజమానులతో మాట్లాడడం మొదలుపెట్టారు. ఇలాంటి వాటితో ఆ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ బూమ్ పెరిగింది. విశాఖ ప్రాంత ప్రజలకు రంగుల కలలు చూపించారు. మరోవైపు అమరావతిలో భూములు కొన్నవారికీ, అభివృద్ధి జరుగుతుందన్న ఆశతో పూలింగ్‌లో భూములు ఇచ్చిన వారికీ పీడ కలలతో నిద్ర పోలేని పరిస్థితి ఏర్పడింది. టిడిపి-వైఎస్ఆర్‌సిపి మధ్య రాజకీయ వివాదంలా రాజధాని వ్యవహారం దిగజారడం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసింది. పైగా రాజధాని నిర్మాణం విషయంలో చెంబుడు నీళ్లు, కాసింత మట్టి ఇచ్చి చేతులు దులుపుకొన్న కేంద్ర ప్రభుత్వం దీనిని తమకేమీ పట్టనట్టుగా చోద్యం చూసింది. రాజకీయ ప్రయోజ నాలు, రియల్ ఎస్టేట్ మాయాజాలాలు కాకుండా ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇచ్చివుంటే ప్రజలు కూడా నమ్మేవారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు 64వేల స్థలాలను తిరిగిచ్చామని, వాటిలో 43వేల ప్లాట్ల రిజిస్ట్రేషన్లే ఇంత వరకు జరిగాయని, మిగతా స్థలాల రిజిస్ట్రేషన్లను త్వరలో పూర్తయ్యేలా చూస్తామని చెబుతూ వచ్చారు. అయితే, రాజధాని ఎక్కడ ఉండాలా అనే విషయం రాష్ట్రం తేల్చుకోలేక పోయింది. విశాఖను కూడా కార్యక్షేత్రంగా చేసకోలేక పోయింది. కేంద్రం పరిధిలో లేదని కేంద్ర మంత్రులు పలు సందర్భాల్లో పేర్కొనడం మరో మెలిక. అంటే రాష్ట్ర ప్రజలను గందరగోళ పర్చడంలో ఎవరికి వారు తమ పాత్ర పోషించారని చెప్పాలి. కృష్ణా నదికి వరదలొస్తే అమరావతి ముంపునకు గురవుతుందని, రాజధానిపై పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అన్న దగ్గరి నుంచి విశాఖకు రాజధాని తరలింపు వరకు గందరగోళం తొలగలేదు. దీనికితోడు ప్రభుత్వం వైజాగ్‌కు షిఫ్టు కావాలన్న పట్టుదలతోనే ఉడికూడా ఆ పనిచేయలేకపోయింది. మొత్తంగా ఈ వ్యవహారంలో జగన్ ఎలాంటి పురోగతి సాధించలేదు. దీనికి ఎన్నికల్లో ఎలాంటి జవాబు ఇచ్చుకుంటున్నారని చూడాలి

## ఎమ్మెల్యేలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన

# డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎంపి అస్పిరెంట్



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి:**
వరంగల్ ఎమ్మెల్యేలను కలిసి హెూలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఆస్పరెంట్ . నాయిని రాజేందర్ రెడ్డిని , రేవూరి ప్రకాష్ రెడ్డి గారిని, గండ్ర సత్యనారాయణ రావుని, దొంతి మాధవ రెడ్డిను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఎంపి



టికెట్ కోసం సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు రామకృష్ణతెలిపారు. రామకృష్ణ మాట్లాడుతూ వసంత ఋతువుల్లో వచ్చే తొలి వేడుక హెూలీ చలికి వీడ్కోలు పలికే హెూళికా దహనం కాంతులే హెూలీ తీపి చేదు అను కలిపి పంచే విందుల పందిరి హెూలీ ధనిక పేద అనే తారతమ్యాలు మరిచి చేసే సందడి హెూలీ చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతికంగా హెూలీ విశ్వంలోని రంగులన్నీ కలిసి చేసే కోలాటమే హెూలీ అందరి జీవితాలు రంగుల మయం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అరూరి సాంబయ్య జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్ మహేష్ ఉదయ్ . డాక్టర్స్ వంశీ ఫిజియోథెరపీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాము శివరామకృష్ణ క్రాంత్తి ప్రకాష్ జిల్లా అధ్యక్షులు వంశీ హరీష్ సామ్రాట్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లని నిమ్మకాయ నీళ్ళు బరువు తగ్గడంలో ఎలా సహాయం చేస్తుంది?

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్):నిమ్మకాయ సిట్రస్ పండ్ల జాతికి చెందింది, దీనిని తరచుగా వేడి మరియు చల్లని పదార్థాలలో కలిపి తీసుకోవడం జరుగుతుంటుంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న అనేక మంది ప్రజలు వేడి నీటిలో నిమ్మరసం కలిపి తీసుకోవడానికి మొగ్గు చూపిస్తుంటారు.కొందరు రోజులో మొదటగా స్వీకరించే పదార్థాలలో నిమ్మకాయను ప్రధానంగా ఉండేలా చూసుకుంటారు కూడా. గ్రీన్ టీ, లెమన్ టీ, నిమ్మకాయ నీళ్ళు, తేనె మరియు నిమ్మరసం కలిపిన నీళ్ళు మొదలైనవి ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. క్రమంగా ఇలా నిమ్మరసం ఆహార ప్రణాళికలో చేర్చడం ద్వారా బరువు తగ్గడంలో సహాయం చేస్తుందని నమ్ముతారు. కానీ ఎక్కువ మందికి తెలీని విషయం ఏమిటంటే, కేవలం వేడి నీటిలోనే కాకుండా, చల్లని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకోవడం ద్వారా కూడా, బరువు తగ్గడంలో సహాయం చేయగలదని. ఇలా చల్లని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకోవడానికి ఈ వ్యాసం దోహదం చేస్తుంది.బరువు కోల్పోవడం కోసమే కాకుండా, నిమ్మరసం మీ శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా చూడడంలో సహాయం చేస్తుంది. శరీరంలోని శక్తిస్థాయిలను పెంచడమే కాకుండా, మెరుగైన జీర్ణక్రియలను సైతం ప్రోత్సహిస్తుందని చెప్పబడింది. అందుకే ఎక్కువగా జీవక్రియల సమస్యలతో ఉన్నవారి ఆహార ప్రణాళికలో నిమ్మజాతి పండ్లను జోడించవలసినదిగా వైద్యులు సూచిస్తుంటారు.చల్లని నిమ్మరసం తీసుకోవడం ద్వారా బరువు ఎలా తగ్గుతుందో ఇప్పుడు చూద్దాం.చల్లని నిమ్మకాయ నీళ్ళు బరువు తగ్గడంలో ఎలా సహాయం చేస్తుంది? 1.కేలరీలు తక్కువచల్లని నిమ్మరసం కేలరీలలో తక్కువగా ఉంటుంది. నీటిలో ఎటుతిరిగీ సున్నా కేలరీలు ఉంటాయి, ఇందులో ఎటువంటి అనుమానమూ లేదు. మరియు నిమ్మకాయలో 17 కేలరీల శక్తి ఉంటుంది. మీరు ఈ నిమ్మరసాన్ని సగం గ్లాసు నీటితో కలిపినా, కేలరీల సంఖ్యలో ఏమాత్రం మార్పు ఉండదు. 39కేలరీలు కలిగిన గ్లాసు నారింజరసం తీసుకునేకన్నా, బదులుగా నిమ్మరసం తీసుకోవడం ద్వారా అదనపు ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఇందులో పోషకాలలో ఎక్కువగా, కాలరీలలో తక్కువగా ఉంటుంది. 2. జీవక్రియలను పెంచుతుందిశరీరంలోని జీవక్రియలను మెరుగుపరుచుకోవడానికి నిమ్మకాయ నీరు ప్రసిద్ధి చెందింది, ఇది బరువు కోల్పోవడంలో సహాయపడుతుంది. పరిశోధనల ప్రకారం, మీ శరీరం సరైన స్థాయిలో నీటి నిల్వలతో కూడుకుని ఉంటే, అది మైటోకాండ్రియా పనితీరును సైతం మెరుగుపరుస్తుంది. మైటోకాండ్రియా కణాల నుండి పోషకాలను వేరు చేసి, విచ్ఛిన్నం చేసి, శక్తిగా మారుస్తుంది. క్రమంగా జీవక్రియలను క్రమబద్ధీకరిస్తుంది. 3. మీ కడుపును నిండుగా ఉంచుతుందినిమ్మరసం తీసుకోవడం మీ కడుపును నిండుగా ఉండటానికి సూచించదగిన గొప్ప మార్గం. నిమ్మరసం, అవాంఛిత ఆహార కోరికల నుండి మిమ్మల్ని నిరోధిస్తుంది. 2008లో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, అల్పాహారం ముందు సగం లీటరు నిమ్మరసం కలిపిన నీటిని తీసుకోవడం ద్వారా 13శాతం కేలరీలను తీసుకోవడం తగ్గించవచ్చని వెల్లడించారు. మరో అధ్యయనం ప్రకారం, భోజనం సమయంలో నిమ్మరసం కలిపిన నీటిని త్రాగడం ద్వారా ఆకలి తగ్గుతుందని తేలింది.దీనికి కారణం నిమ్మరసం కలిపిన నీటిలో కేలరీలు తక్కువగా ఉండటం, మరియు కడుపు నిండిన అనుభూతిని ప్రోత్సహించడం. క్రమంగా కాలరీలను తీసుకోవడం తగ్గుతుంది.4. శరీరం నుండి విషాన్ని తొలగిస్తుందిచల్లని నిమ్మరసం, ఎటువంటి సారూప్యతలు లేకుండా వెచ్చని నిమ్మరసం వలనే ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది శరీరం నుండి విషాన్ని తొలగించి శరీర భౌతిక స్థితిగతుల మెరుగుదలకు సహాయపడుతుంది. నిమ్మరసం కలిపిన నీరు మీ శరీర జీవక్రియలను మెరుగుపరచి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. 5. ఫ్రీ రాడికల్స్ తొలగించడంలో :నిమ్మకాయలలో ఉన్న విటమిన్-సి శరీరంలో ఆక్సీకరణ స్థాయిల ఒత్తిడిని ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. శరీర కణాలలోని సమ్మేళనాల ఆక్సీకరణను తగ్గించడంలో విటమిన్-సి పనిచేస్తుంది. ఫ్రీ రాడికల్స్, %ాణు% (చెడు) కొవ్వులతో సంబంధం కలిగి ఉంటాయి.ఆహారప్రణాళికలలోని అధిక సంతృప్త కొవ్వులు మరియు చక్కెరలు, %=ాా% ఫ్రీ రాడికల్స్ మరియు ఆక్సిడైజ్ అయిన %ాణు% స్థాయిలను పెంచుతుంది. ఈ ఆక్సిడైజ్డ్ %ాణు% అథెరోస్క్లెరోసిస్ ఫలకాలు ఏర్పడటానికి దారితీస్తుంది, క్రమంగా గుండె జబ్బులకు దారి తీస్తుంది. నిమ్మరసం కలిపిన నీరు సేవించడం మూలంగా, ఫ్రీ రాడికల్ కణాలతో పోరాడటానికి మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి దోహదం చేస్తాయి. దీనికి కారణం నిమ్మరసం కలిపిన నీరు, కేలరీలలో తక్కువగా ఉండటంతో పాటు,కడుపునిండిన అనుభూతికి లోనుచేయడమే. క్యాలరీలను తీసుకోవడం తగ్గించడానికి ప్రభావవంతమైన మార్గంగా నిమ్మకాయ నీళ్ళు సహాయపడగలదు. బరువును కోల్పోయే క్రమంలో భాగంగా నిమ్మకాయ నీళ్ళను ఎంత మోతాదులో రోజులో స్వీకరించవచ్చు?బరువు తగ్గడానికి నిమ్మకాయ నీరు తాగడానికి ముందు మీరు పరిగణించవలసిన మూడు ప్రధాన విషయాలు పరిమాణం, సమయం మరియు ఉష్ణోగ్రత.మానవ శరీరం ఒక సమయంలో కేవలం 375 మిల్లీలీటర్లను మాత్రమే జీవక్రియలకు ఉపయోగిస్తుంది. మీరు 375 మిల్లీలీటర్ల కన్నా ఎక్కువ త్రాగాలని కోరుకుంటే, ఒక గంట తర్వాత మరలా తీసుకోవచ్చు. 150 పౌండ్ల (68 కిలోలు) బరువుకన్నా తక్కువ ఉన్నవ్యక్తి, 8 నుండి 12 ఔన్సుల(236 నుండి 354 %ఎశ్రీ%) నిమ్మరసంను చల్లని నీటితో తీసుకోవలసి ఉంటుంది. మరియు 150 పౌండ్లకు మించిన బరువున్న ఒక వ్యక్తి ఒక రోజులో రెండుమార్లు నిమ్మరసం అదే స్థాయిలో తీసుకోవచ్చు. ఉదయం సమయం నిమ్మరసాన్ని తీసుకోవడానికి అనువైన సమయంగా చెప్పబడుతుంది. బరువు తగ్గించుకోవడం కోసం లెమన్ వాటర్ చేయడం



ఎలా ?కావలసినవి: 1 నిమ్మకాయ1 గ్లాసు నీరువిధానం:గ్లాసులో మీరు తాగగలిగిన నీటితో నింపండి. తాజా పుదీనా, తులసి లేదా లావెండర్ వంటి తాజా మూలికలను జోడించవచ్చు కూడా.కొన్నిగంటలు రిఫ్రిజిరేటర్లో పెట్టి, చల్లబడిన తర్వాత తీసుకోండి.ఈ వ్యాసం మీకు నచ్చినట్లయితే మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇటువంటి అనేక ఆసక్తికర, ఆహార, ఆరోగ్య, జీవన శైలి, ఆద్యాత్మిక, వ్యాయామ, లైంగిక తదితర సంబంధిత విషయాల కోసం బోల్డ్స్కై పేజీని తరచూ సందర్శించండి. ఈ వ్యాసం పై మీ అభిప్రాయాలను, వ్యాఖ్యలను క్రింద వ్యాఖ్యల విభాగంలో తెలియజేయండి.

## మాడుపై చుండ్రును తొలగించడానికి, బేకింగ్ సోడాను ఉపయోగించే వివిధ పద్ధతులు.

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): చుండ్రు అనేది మనలో చాలా మంది ఎదుర్కొనే, ఒక సాధారణ సమస్య. పొడిబారి, పొలుసులుగా మారిన చర్మం చుండ్రు ఏర్పడటానికి దారితీస్తుంది. ప్రారంభ దశలలో చుండ్రు నివారణకు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే, జుట్టు రాలడం, మాడుపై దురద మరియు అంటువ్యాధులు సోకడం వంటి ఇతర సమస్యలకు దారితీస్తుంది. అయినా కాని, మీరు చింతించాల్సిన అవసరం లేదు. దీనికి సులభమైన పరిష్కారం సహజ పదార్థం రూపంలో మన వంటగదిలోనే ఉంది. అది వేరేదో కాదు.. బేకింగ్ సోడా ...బేకింగ్ సోడాను కేశసంరక్షణ ఉత్పత్తుల తయారీలో విరివిగా ఉపయోగిస్తారు. దీనిలోని యాంటీసెప్టిక్ లక్షణాలు, చుండ్రును కలిగించే ఫంగల్ ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా,

ఇది మాడు మీద చర్మం యొక్క %జూ=% సమతుల్యతను కాపాడి, సహజ తేమను నిలబెట్టడంలో సహాయపడుతుంది.ఈ రోజు మనం, చుండ్రును నివారణకు, బేకింగ్ సోడాను ఇతర పదార్థాలతో కలిపి ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం. ఇంకెందుకు ఆలస్యం. చదవండి!. . నిమ్మకాయ మరియు బేకింగ్ సోడాకావలసిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల నిమ్మ రసం1 టీ స్పూన్ బేకింగ్ సోడావాడే విధానం:1. బేకింగ్ సోడా మరియు నిమ్మరసం కలిపి పేస్టు చేయండి.2. నెమ్మదిగా ఈ మిశ్రమాన్ని ఉపయోగించి, మాడుపై మర్దన చేసుకుని, కొన్ని నిముషాల పాటు వదిలివేయండి.3. కొన్ని నిముషాల తరువాత సాధారణ నీటితో శుభ్రం చేసుకోవాలి. 2. బేకింగ్ సోడా మరియు ఆపిల్ సైడర్ వెనిగర్కావలసిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా2-3 టేబుల్ స్పూన్ల ఆపిల్ సైడర్ వెనిగర్వాడే విధానం:1. పదార్థాలనన్నింటిని చక్కగా కలపండి.2. దానిపై మాడుపై శుభ్రంగా రాసుకుని చేసి, 5-10 నిముషాల పాటు వదిలివేయండి.3. తరువాత సాధారణ నీటితో శుభ్రం చేసుకోవాలి. 3. బేకింగ్ సోడా మరియు

ఆలివ్ ఆయిల్కావలసిన పదార్థాలు1 స్పూన్ బేకింగ్ సోడా1 గుడ్డు పచ్చసొన1 టేబుల్ స్పూన్ ఆలివ్ నూనెవాడే విధానం:1. నూనె వేడి చేసి, గుడ్డు పచ్చసొనతో కలపండి.2. ఇప్పుడు దీనిలో బేకింగ్ సోడాను వేసి అన్ని పదార్థాలను ఉండలు ఏర్పడకుండా బాగా కలపాలి.3. ఇప్పుడు దీనిని మీ మాడుకు రాసుకుని 20 నిముషాల పాటు ఆరనివ్వండి.4. తరువాత చల్లటి నీటితో శుభ్రంగా కడగండి.5. ఉత్తమ ఫలితాల కొరకు వారానికి ఒకసారి ఇలా చేయండి.4. బేకింగ్ సోడా మరియు కొబ్బరి నూనెకావలసిన పదార్థాలు:1 స్పూన్ బేకింగ్ సోడా1 టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె1 టేబుల్ స్పూన్ తేనెవాడే విధానం:1. కొబ్బరి నూనెలో తేనె, బేకింగ్ సోడా వేసి బాగా కలపాలి.2. మీ తలపై, ఈ మిశ్రమాన్ని రాసుకుని, 20-30 నిముషాల పాటు ఆరనీయండి.3. తరువాత సాధారణ నీటిని ఉపయోగించి శుభ్రం చేసుకోండి.4. మంచి ఫలితాల కొరకు, ఈ మాస్కను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు.ఈ నివారణలు త్వరగా ఫలితం చూపించవు. ఫలితం పొందటానికి కొంత సమయం పడుతుంది.

అందువల్ల, మీరు తేడాను గమనించే వరకు, ఈ నివారణలను క్రమం తప్పకుండా ఉపయోగించడం మంచిది.బేకింగ్ సోడా క్షార లక్షణాలను కలిగి ఉన్నందువల్ల, మొదటిసారు ఉపయోగించినపుడు, మీ జుట్టు చూడటానికి అందంగా కనిపించకపోవచ్చు. అయితే, కొన్ని పర్యాయాలు వాడిన తరువాత, మీ జుట్టు ఆరోగ్యకరంగా కనిపిస్తుంది కనుక ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

## పనీర్ పకోడి

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసిన పదార్థాలుపనీర్: పావుకిలో, శనగపిండి: కప్పు, మొక్కజొన్న పిండి: రెండు టేబుల్స్పూన్లు, ఉప్పు: రుచికి సరిపడ, మిరియాల పొడి: తగినంత, నూనె: వేయించడానికి సరిపడతిరగమోతకు కావలసినవి: నూనె: టేబుల్స్పూను, జీలకర్ర: టేబుల్స్పూను, పుదీనా, కొత్తిమీర: కొద్దిగా, మిరియాల పొడి: కొద్దిగా, చాట్ మసాలా కొద్దిగా, పచ్చిమిరపకాయలు: రెండు(కట్ చేసుకోవాలి)తయారీ విధానంపనీర్ ముక్కల్ని కావలసిన సైజులో కట్ చేసుకుని దానికి శనగపిండి, మొక్కజొన్న పిండి, ఉప్పు, మిరియాల పొడి, వేసి కొద్దిగా నీరు జతచేసి గట్టిగా తడిపి పెట్టుకోవాలి. తరువాత కాగుతున్న నూనెలో ఈ పిండిని పకోడీల మాదిరిగా వేసి దోరగా వేయించాలి. అన్నీ వేయించుకున్న తరువాత



వేరొక బాండీలో కొద్దిగానూనె వేసి కాగిన తరువాత జీలకర్ర, పచ్చిమిరపకాయ ముక్కలు వేసి వేగనివ్వాలి. దీనికి మిరియాలపొడి, చాట్ మసాలా, జతచేసి కొద్దిసేపు వేగనిచ్చి వేయించి పెట్టుకున్న పకోడీలను కూడా కలిపి మరికొద్దిసేపు వేగనివ్వాలి. దీనికి టమోటాసాస్ మంచి కాంబినేషన్.

## శాఫ్రాన్ చికెన్



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసిన పదార్థాలుచికెన్: అరకిలో, చిక్కటి పెరుగు: రెండు కప్పులు, గోరువెచ్చని పాలు: అరకప్పు, క్రీం: మూడు స్పూన్లు, శాఫ్రాన్(కుంకుమపువ్వు): చిటికెడు, అల్లంపొడి: టేబుల్ స్పూను, కారం: స్పూను, ధనియాల పొడి: రెండుస్పూన్లు, సోంపు పొడి: అరటీ స్పూను, జీలకర్ర: టేబుల్ స్పూను, పసుపు: చిటికెడు, నూనె: తగినంత, ఉప్పు: రుచికి సరిపడ, కొత్తిమీర కొద్దిగా.తయారీ విధానంచికెన్ని శుభ్రం చేసుకుని దానికి పెరుగు, అల్లం పొడి, ధనియాల పొడి, కారం, సోంపు పొడి, పసుపు, ఉప్పు, అన్నీ కలిపి పట్టించి గంట పాటు బాగా నాననివ్వాలి. అనంతరం టిష్యూ పేపర్తో చికెన్ ముక్కలకు ఉన్న మసాలాను సున్నితంగా తుడిచి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాండీలో నూనె పోసి కాగిన తరువాత చికెన్ ముక్కలను వేసి కొద్దిసేపు వేయించి నూనెలోంచి తీసి పక్కన పెట్టాలి. మరో బాండీలో కొద్దిగా నూనె వేసి కాగిన తరువాత చికెన్ ముక్కలు తీసివేయగా మిగిలిన మసాలాలను వేసి కొద్దిసేపు వేయించాలి. నూనె పైకి తేలుతున్న సమయంలో సగం వేయించిపెట్టుకున్న ముక్కలను వేయాలి. అవసరం అనుకుంటే అరకప్పు నీటిని పోసుకోవచ్చు.గ్రేవీ చిక్కపడిన తరువాత పాలల్లో కుంకుమపువ్వు కలిపి ఉడుకుతున్న చికెన్కి జతచేయాలి. చివరగా క్రీం, కొత్తిమీర జతచేసుకోవాలి.

## నుదిటి మీద ముడతలు చెప్పే రహస్యం

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): సాధారణంగా నుదిటి మీద ముడతలు ఎక్కువవుతుంటే ఏమనిపిస్తుంది?.. వయస్సు పెరుగుతోంది కదా! ముడతలు సహజమే.. అనుకుంటాం. కానీ నుదిటి మీద ముడతలకు కేవలం వయస్సుతోనే కాకుండా గుండె జబ్బులకు కూడా సంబంధం ఉందంటున్నారు పరిశోధకులు. నుదిటి మీద ముడతలు గుండె జబ్బులకు సూచనలుగా భావించవచ్చంటున్నారు. ఎక్కువ ముడతలు ఉన్నవారు కార్డియోవాస్క్యులర్ డిసీస్తో మరణించే అవకాశాలు ఎక్కువని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఫ్రాన్స్కు చెందిన "హాస్పిటల్ యూనివర్సరీ డే టౌలౌస్" ప్రొఫెసర్ 'యోలాండ్ ఎస్క్విరోల్' జరిపిన పరిశోధనల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

జీవనశైలిలో మార్పులు చేయటం ద్వారా కార్డియోవాస్క్యులర్ను నియంత్రించవచ్చని యోలాండ్ తెలిపారు. వయసు పెరిగేకొద్దీ గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నా ఆహారపు అలవాట్లు, సరైన మందులను వాడటం ద్వారా ప్రమాదాన్ని తగ్గించవచ్చని అన్నారు. యోలాండ్ ఎస్క్విరోల్ బృందం వివిధ వయస్సులకు చెందిన 3200 మందిపై 20 ఏళ్ల పాటు పరిశోధనలు జరిపింది. వారిలో ఇప్పటి వరకు 244 మంది వివిధ కారణాలతో చనిపోయారు. అయితే వారిలో నుదిటిపై ముడతలు లేని వారి కంటే ఉన్నవారు ఎక్కుగా గుండె సంబంధ జబ్బులతో చనిపోయినట్లు తేలింది.రెండు అంతకంటే ఎక్కువ ముడతలు ఉన్నవారు ముడతలు లేని వారికంటే పదిరెట్లు తొందరగా చనిపోయినట్లు వెల్లడైంది.

## ఆలూ నూడిల్స్ కట్లెట్




హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసిన పదార్థాలు ఆలు(బంగాళాదుంపలు): ఆరు(మీడియం సైజువి), ఇన్స్టంట్ నూడిల్స్: ఒక పాకెట్, కొత్తిమీర: కొద్దిగా, మైదా: వందగ్రాములు, పచ్చిమిరపకాయలు: నాలుగు లేదా ఐదు(ముక్కలుగా చేసుకోవాలి), నూనె: వేయించడానికి తగినంత, ఉప్పు: రుచికి సరిపడతయారీ విధానంముందుగా బంగాళాదుంపలను మెత్తగా ఉడికించి చేతితో మెదిపి అందులో ఉప్పు, పచ్చిమిరపకాయలు, కొత్తిమీక వేసి ముద్దలాగా చేసుకుని కట్లెట్లు చేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు నూడిల్స్ నీటిలో ఉడికించి పిండిపక్కన పెట్టుకోవాలి. మైదాలో నీరు పోసి గంటెజారుగా తడుపుకోవాలి. ఈ మైదాపిండిలో రెడీ చేసుకన్న కట్లెట్లు ముంచి, నూడిల్స్లో దొర్లించుకోవాలి. కట్లెట్స్ అన్నీ ఇలా చేసుకున్న తరువాత బాండీలో నూనె పోసుకుని కాగిన తరువాత వీటిని దోరగా వేయించుకోవాలి. సాయంత్రం స్నాక్స్కి ఇవి రుచిగా ఉంటాయి.

## బ్రెడ్తో బిర్యానీ ఎలా చేయాలో చూద్దాం...

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసిన పదార్థాలు:బ్రెడ్ ముక్కలు - 7నూనె - 2 స్పూన్స్సోంపు - 1 స్పూన్దాల్చిన చెక్క - చిన్న ముక్కఅల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 స్పూన్తరిగిన క్యారెట్, క్యాప్సికమ్ - 2 కప్పులుటమోటాలు - 2పచ్చిమిర్చి - 3కారం - 2 స్పూన్స్పసుపు - 1 స్పూన్గరం మసాలా - 2 స్పూన్స్ధనియాల పొడి - 1 స్పూన్కొత్తిమీర, పుదీన - 1 కప్పుపెరుగు - అర కప్పుచక్కెర - 1 స్పూన్ఉప్పు - తగినంతతయారీ విధానం:ముందుగా బ్రెడ్ను చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసుకుని పెనం మీద కాల్చుకోవాలి. ఆ తరువాత ఒక బాణలిలో నూనె పోసి వేడయ్యాక దాల్చిన చెక్క, సోంపు వేసి వేయించి తరువాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి 2 నిమిషాలు పాటు బాగా వేయించి టమోటాలు, ఉప్పు, చక్కెర కూడా వేసి 5 నిమిషాలు ఉడికించాలి.ఆ తరువాత క్యాప్సికమ్, క్యారెట్, గరం మసాలా, ధనియాల పొడి, కారం, పసుపు వేసి అర గ్లాసు నీళ్లు పోసి మరో 10 నిమిషాలు ఉడకనివ్వాలి. తరువాత పెరుగు, కొత్తిమీర, పుదీనా వేసి బాగా కలిపి 2 నిమిషాలు ఉడికించాలి. చివరగా బ్రెడ్ ముక్కలు వేసి బాగా కలిపి చిన్నమంట మీద మరో 2 నిమిషాలు ఉడికించి దించేయాలి. అంతే వేడి వేడి బ్రెడ్ బిర్యానీ రెడీ.



## కాటేజి చీజ్ పకోడి



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసిన పదార్థాలుకాటేజీ చీజ్: కప్పు, మైదా పిండి: ఒకటిన్నర కప్పులు, బియ్యం పిండి: రెండు టేబుల్ స్పూన్లు, ఉల్లిపాయలు: ఒకటి(ముక్కలుగా చేసుకోవాలి), పచ్చిమిరపకాయలు: నాలుగు లేదా ఐదు(ముక్కలుగా చేసుకోవాలి), కొత్తిమీర: కొద్దిగా, ఉప్పు: రుచికి సరిపడ, నూనె: వేయించడానికి సరిపడతయారీ విధానంపదార్థాలన్నీ బాగా కలుపుకుని అవసరమైతే కొద్దిగా నీరు పోసుకుంటూ పకోడి పిండిలాగా కలుపుకోవాలి. ఈ పిండిని ఓ పావుగంట పాటు నాననిచ్చి అనంతరం నూనెలో పకోడీలాగా వేయించుకోవాలి. మైదాపిండి ఇష్టపడని వారు ప్రత్యామ్నాయంగా శనగపిండి వాడుకోవచ్చు.

## ఆలూ పకోడి



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసిన పదార్థాలుమైదా: కప్పు, బియ్యంపిండి: కప్పు, ఆలుగడ్డలు: మూడు, కారం: స్పూను, అల్లంవెల్లుల్లి ముద్ద: స్పూను, ఉప్పు: రుచికి సరిపడ, నూనె: వేయించడానికి తగినంతతయారీ విధానంఆలుగడ్డలను మెత్తగా ఉడికించుకుని చేతితో మెత్తగా మెదిపి పెట్టుకోవాలి. ఇప్పుడు దీనిలో మైదా, బియ్యంపిండి, కారం, ఉప్పు, అల్లంవెల్లుల్లి ముద్ద వేసుకుని కొద్దిగా నీళ్ళు పోసి పకోడి పిండిలాగా చేసుకోవాలి. నూనె కాగిన తరువాత వీటిని కావలసిన సైజులో వేసి దోరగా వేయించుకోవాలి.

## కంద వేపుడు తయారీ..

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్):కావలసినవి: కంద: అరకిలో, తాజా కొబ్బరితురుము: 4 టేబుల్స్పూన్లు, ఆవాలు: టీస్పూను, ఎండుమిర్చి: రెండు, బెల్లం తురుము: 2 టేబుల్స్పూన్లు, చింతపండు: చిన్న నిమ్మకాయంత, పసుపు: అరటీస్పూను, ఉప్పు: తగినంత, తాలింపుకోసం: నూనె: 2 టేబుల్స్పూన్లు, ఆవాలు: టీస్పూను, మినప్పప్పు: టీస్పూను, ఎండుమిర్చి: ఒకటి, కరివేపాకు: 2 రెబ్బలుతయారుచేసే విధానం: లి కంద పొట్టు తీసి గోరువెచ్చని నీళ్లలో బాగా కడిగి చిన్న ముక్కలుగా కోసి మళ్లీ నాలుగైదు సార్లు కడగాలి. లి చింతపండు నానబెట్టి రసం తీసి తొక్కు పారేయాలి. లి కొబ్బరి తురుము, ఆవాలు, ఒడుమిర్చి మిక్సీలో రుబ్బాలి. ప్రెషర్ పాన్లో నూనె వేసి తాలింపు దినుసులన్నీ వేసి వేగాక కందముక్కలు వేసి ఓ రెండు నిమిషాలు వేయించాలి. తరవాత బెల్లం తురుము, చింతపండు రసం, పసుపు, ఉప్పు వేసి ఓ కప్పు నీళ్లు పోసి మూతపెట్టి సిమ్లో ఉడికించాలి. నీళ్లన్నీ ఆవిరైపోయి ముక్కలన్నీ ఉడికిన తరవాత కొబ్బరి మిశ్రమం వేసి కలిపి పొడిపొడిలాడేలా వేయించాలి.




www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం-
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888







ఎపిసోడ్-1





# ఆడపిల్లల కన్నీళ్లతో


# ఖాకీ వ్యాపారం..!



## మహిళా పోలీస్ స్టేషనులో మగ సీఐ వికృతరూపం

## ముఖ్యమంత్రి "రేవంత్‌రెడ్డి" ఆదేశాలు కూడా "బేఖాతర్"

## ఆ స్టేషనులో అడుగడుగునా ఆడపిల్లలకు అన్యాయం



### సీఎం రేవంత్ రెడ్డి గారు ఒక్కసారి మహిళా పోలీస్ స్టేషన్ల నిర్వహణపై దృష్టి పెట్టండి

గతంలో పోలీసు వ్యవస్థలో అనేక సంస్కరణల తెచ్చామని గొప్పలు చెప్పుకున్నారు. మహిళా పోలీసు స్టేషన్లలో మగ సిఐలను నియమించారు. అలాంటి వ్యవస్థ ను చూసిన తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నారు. ప్రజా పరిపాలన వచ్చింది. మీరు ఓసారి సమస్యలపై రివ్యూ చేయండి. ఇది చిన్న సమస్య కాదు. చాలా పెద్ద సమస్య. అన్నింటికంటే ప్రధానమైన సమస్య. మహిళా పోలీసు స్టేషన్లు పెట్టి చేతులు దులుపుకుంటే సరిపోదు. మగ సిఐలకు పోస్టింగ్ లతో ఎలాంటి ప్రయోజనం జరగదు. ప్రతి మహిళా పోలీసు స్టేషనులో మహిళా అధికారులే వుండాలి. అప్పుడే న్యాయం జరుగుతుంది. మహిళా పోలీసు స్టేషన్లలో పోస్టింగ్ ల కోసం ఎస్సై, సిఐలు లక్షలు వెచ్చిస్తున్నారన్నది బహిరంగ రహస్యమే. అసలు మా ప్రభుత్వంలో విల్లింగ్ లెటర్లు వుండవన్నారు. మహిళా పోలీసు స్టేషన్లకు మగ సిఐలు ఎందుకు వుంటున్నారు? మహిళా పోలీసు అధికారులు ట్రాఫిక్ విభాగాలలో విధులెందుకు చేస్తున్నారు. మహిళా పోలీసు స్టేషన్లలో బాధితులు ఎలా నరకం అనుభవిస్తున్నారో తెలుసుకోండి. ఎందుకంటే మహిళల కోసం ఉచిత బస్సు సదుపాయాలు అమలు చేస్తున్నారు. ఇటీవలే మహిళా దినోత్సవం రోజున ప్రతి మహిళను కోటీశ్వరులను చేస్తామన్నారు. అదే విధంగా బాధిత మహిళలకు న్యాయం జరిగేలా చూడండి. పోలీసు వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టండి. మీ పాలనలో మహిళలకు న్యాయం జరిగిందని చరిత్ర చెప్పుకునేలా తీర్చిదిద్దండి. బాధితులు మహిళ పోలీసు స్టేషనుకు ధైర్యంగా వచ్చేలా చేయండి. తమ సమస్యలను కన్న తల్లిదండ్రుల దగ్గరే అమ్మాయిలు చెప్పుకోలేరు.

**అలాంటిది మగ పోలీసుల ముందు వారి బాధలు ఎలా చెప్పుకుంటారో ఆలోచించండి. ప్లీజ్.**



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

హైదరాబాద్,నేటిధాత్రి:
ఆ గడప తొక్కితే న్యాయం జరుగుతుందని నమ్మకం. ఆ నమ్మకాన్ని నిలబెట్టడం పోలీసు కర్తవ్యం. సమాజాన్ని కాపాడడం వారి బాధ్యత. మన చుట్టూ జరిగే అన్యాయాలను, అరాచకాలను అరికట్టి, ప్రజలకు భరోసా కల్పించేదే పోలీసు వ్యవస్థ. కంచే చేను మేసే అనే చందంగా ధైర్యం చెప్పాల్సిన పోలీసులే దౌర్జన్యం చేస్తే ఎలా వుంటుంది. అభయం ఇవ్వాల్సిన పోలీసులే భయపెడితే ఎవరికి చెప్పుకునేది. అందులోనూ మహిళల కు జరుగుతున్న అన్యాయాల నుంచి, బాధలనుంచి, వేధింపులనుంచి రక్షించాల్సిన పోలీసే భక్షించే పరిస్థితి సృష్టిస్తే సమాజానికి రక్షణ ఎవరు? వ్యవస్థకు కాపలా ఎవరు? ప్రజల మన, ధన, ప్రాణాలకు రక్షణే. మన చుట్టూ వున్న సమాజాలలో అన్ని సమాజాలు వేరు. పోలీసు సమాజం వేరు. పోలీసు అంటే ఒక ధైర్యం. పోలీసు అంటే ఒక భరోసా. మరి అలాంటి పోలీసు వ్యవస్థలో కొద్ది మంది చీడ పురుగులుంటారు. వారి వల్ల ఆ వ్యవస్థకే చెడ్డపేరు వస్తుంది. ఇప్పటికీ సగటు వ్యక్తే కాదు, ఎంత పెద్ద మనుషులైనా సరే పోలీసు స్టేషన్ గడప తొక్కాలంటే ఆలోచిస్తారు. అలాంటిది సామాన్యులలో కొన్ని శతాబ్దాలుగా నాటుకు పోయిన భయం పోలీసు స్టేషను వైపు అడుగులు వేయాలంటే ఇప్పటికీ భయపడతారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వున్నా నేరుగా రావొచ్చని చెప్పడం కాదు..బాధితుల పక్షాన పూర్తి స్థాయిలో నిలబడినప్పుడే పోలీసు వ్యవస్థకు గౌరవం. అది ఎప్పుడు వస్తుందా? అని ఈ దేశంలో కొన్ని దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. ఎదురుచూపులు ఎండమావులే అని ఎంతో మంది మధనపడుతున్నారు.



మనదేశంలో మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు న్నాయి. ఆ చట్టాలను పోలీసులే అతిక్రమిస్తుంటే ప్రజలు తమ గోడును ఎవరికి చెప్పుకుంటారు. ఉన్నత చదువు చదువుకొని , పోలీసు కావాలని కలలుగని, ఎంతో కష్టపడి, రాత్రింబవళ్ళు చదివి పరీక్షలు రాసి, ఇతర పరీక్షలు దాటి వచ్చిన వారిలో సమాజం మమకారం లేకపోతే ఎలా? శిక్షణా కాలంలో చట్టాల గురించి తెలుసుకొని ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీసు ఉన్నతాధి కారులే నేరాలు చేస్తుంటే, వెలుగులోకి రాకుండా, బయటకు రాకుండా కాపాడుకుంటుంటే సమిధలు మామూలు మనుషులే...అమాయకులే..

### ఇంతకీ ఏం జరిగింది:

అది తెలంగాణలో వున్న మహిళా పోలీసు స్టేషన్లలో ఒకటి. ఆ విషయాన్ని చెప్పలేక కాదు.. ఆ స్టేషన్ గురించి చెబితే ఆ బాధితురాలు ఎవరనేది తెలిసిపోతుంది. అలా ఒక ఆడపిల్ల వ్యక్తి గత వివరాలు బైటకు రాకూడదనే సదుద్దేశంతో పోలీసు స్టేషన్ ఎక్కడ అనేది రాయలేకపోతున్నాం.. ఒక ఆడపిల్ల నేను అన్యాయమైపోయాను అని పోలీసులకు చెప్పుకుంటే కాపాడాల్సింది పోయి, కనికరం లేకుండా మాట్లాడితే వారి మనసు ఎంత గాయపడుతుందో తెలియదా? పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు కాదా? ఓ తండ్రి ఎంతో కట్నం ఇచ్చి, కొన్ని లక్షలు ఖర్చు చేసి, తన కూతురు పెళ్ళి అంగరంగ వైభవంగా చేశారు. ఆ తండ్రి సమాజంలో గౌరవ ప్రదమైన వ్యక్తి. ఆ అమ్మాయి ఉన్నత విద్యావంతురాలు. జరిగిన పెళ్ళి మూన్నాళ్ల ముచ్చట కూడా కాలేదు. పెళ్ళి జరిగిన మరుసటి రోజు నుంచే చిత్రహింసలకు గురైంది. అవమానాలు ఎదుర్కొన్నది. చీత్కారాలకు గురైంది. అయినా ఆ అమ్మాయి సుమారు రెండు నెలల ఎంతో భరించింది.తనకు కలిగిన ఇబ్బందులు కనీసం కన్న తల్లికి కూడా చెప్పుకోలేదు. కాని ఇక తప్పదు అనుకున్నప్పుడు చెప్పుకున్నది. దాంతో తన కూతురు పడిన బాధను విని ఆ తల్లి గుండె పగిలిపోయినంత పనైంది. తర్వాత తండ్రికి తెలిసి మనోవేధనకు గురయ్యాడు. తన కూతురుకు జరిగిన అన్యాయంపై పోలీసులకు పిర్యాదు చేద్దామనుంటే పట్టించుకునే నాధుడే లేడాయే! పైగా అక్కడ కూడా అవమానాలేనాయే! తనకు అన్యాయం జరిగిందని ఓ ఆడపిల్ల ఆవేదనకు గురైతుంటే ధైర్యం చెప్పాల్సింది పోలీసులు. న్యాయం చేయాల్సిన పోలీసు అధికారి సెటిల్ మెంట్ పేరుతో టార్చర్ పెడితే ఎలా వుంటుంది? వారు పడే వ్యధ పగవారికి కూడా రాకూడదు. తప్పు చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా, వారి పక్షానే సదరు స్టేషను సిఐ. వ్యవహరించడం ఎంత వరకు సమంజసం. ఇదేనా పోలీసు అధికారులు నేర్చుకున్న మానవ ధర్మం. అంతే కాదు పిర్యాదు చేయడానికి వచ్చిన బాధిత మహిళ నుంచి పిర్యాదు స్వీకరించకపోతే మహిళా స్టేషన్లు ఎవరి కోసం పనిచేస్తున్నట్లు. మహిళా పోలీసు స్టేషన్ లో మహిళలకు గౌరవం ఇవ్వకుండా, తప్పు చేసిన వారికి రాచ మర్యాదలు చేయడం ఏమిటి? ఇలాంటి సిఐలు వుంటే మహిళలకు న్యాయం జరుగుతుందా?ఆ స్టేషన్ సిఐ. గత శాసనసభ ఎన్నికల సమయంలో ఐజికి అటాచ్ చేయబడ్డారు. ఆ తర్వాత మరో స్టేషను కు బదిలీ కావాలి. కానీ కాలేదు. నిబంధనలకు విరుద్ధంగా ఆ సిఐకి అదే పోలీసు స్టేషన్ అప్పగించారు. అదెలా సాధ్యమైంది. ఆయనకు విల్లింగ్ లెటర్ ఎవరిచ్చారు? ఎందుకిచ్చారు? ఆ సిఐపై అనేక ఆరోపణలు వున్నాయి. అయినా పై అధికారులు ఎలా పోస్టింగ్ ఇచ్చారు. బాధిత మహిళలకు అన్యాయం చేస్తున్న సిఐని అక్కడే ఎందుకు కొనసాస్తున్నారు. ఇది ఎంతో మంది బాధితులు అడుగుతున్న ప్రశ్న.





### మహిళా పోలీసు స్టేషన్లలో మగ సిఐ లు:
### మహిళా పోలీసు స్టేషన్లు పెట్టిందెందుకు?
### మహిళా సిఐ,ఎస్సైలు లేకుండా వుండడమెందుకు?

పైగా కుటుంబ సంబంధమైన విషయాల మీద ఐపిఎస్ అధికారుల పర్యవేక్షణ లేకుండా కేసులలో సిఐలు నిర్ణయాలు ఎలా తీసుకుంటారు? వీటన్నిటికీ సమాధానాలు ఎవరు చెబుతారు? అసలు మహిళా పోలీసు అధికారులు లేకుండా ఎలా నిర్వహిస్తున్నారు? నిత్యం ఎంత మంది బాధితులు పోలీసు స్టేషనులలో తమ బాధలు చెప్పుకోలేక వెనుతిరిగి పోతున్నారు? పోలీసు స్టేషనులో న్యాయం జరగదని తెలిసి ఎంత మంది స్టేషను గడప తొక్కకుండా వుంటున్నారో తెలుసా? తన భర్త నిత్యం కొడుతున్నాడు...అని ఓ మహిళ పోలీసు స్టేషనులో పిర్యాదు చేయడానికి వెళ్తే న్యాయం చేయాల్సిన పోలీసులు అదే మహిళను లోబర్చుకుంటున్న కేసులు వెలుగు చూస్తున్నాయంటే బాధ్యులు ఎవరు? గత ప్రభుత్వ హయాంలో కొన్ని వేల మంది పోలీసులను రిక్రూట్ చేశారు.వారిలో కొన్ని వందల మంది మహిళా పోలీసు అధికారులు కూడా వున్నారు.వారిని మహిళా పోలీసు స్టేషను అధికారులుగా ఎందుకు నియమించడం లేదు? మహిళా ఎస్సైలు, సిఐలు ఎంతో మందిని ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర విధులు నిర్వర్తిస్తున్నారు. మగ సిఐలు మాత్రం మహిళా పోలీసు స్టేషన్లలో డ్యూటీలు చేస్తున్నారు. ఇంతకంటే సిగ్గు చేటు ఏమైనా వుంటుందా? ప్రతి మహిళా పోలీసు స్టేషనులో తప్పకుండా మహిళా అధికారులే వుండాలి.అందరూ మహిళా అధికారులే వుంటే పురుషులకు కూడా అన్యాయం జరిగే అవకాశం కూడా వుండొచ్చు.అప్పుడు ఎస్ఐ స్థాయి పురుష అధికారికి కూడా పోస్టింగ్ ఇవ్వండి. ఒక ఆడపిల్ల తమకు జరిగిన అన్యాయాన్ని సంబంధిత స్టేషనులో మగ ఎస్ఐ, సిఐలకు లోతైన వివరాలు చెప్పే అవకాశం వుండదు. ఒకవేళ చెప్పాలని ప్రయ త్నం చేసినా ఆ సమయంలో వారు చూసే చూపులు ఎలా వుంటాయో! అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో తగినంత మహిళా అధికారులు లేని పక్షంలో మహిళా పోలీసు స్టేషన్లలో సీనియర్ అధికారులకు విధులు అప్పగించాలి.వారిలో ఒక తండ్రి వుంటాడు. పిల్లల సమస్యలు తెలిసిన వారుంటారు. బాధిత ఆడపిల్లల ను తన పిల్లలుగా పరిగణిస్తా రు. తండ్రి వయసు వున్న వారితో కొంత చెప్పుకోవ డానికి వెనుకంజ వేయరు. వాళ్లు కూడా బాధిత మహిళలతో గౌరవంగా మాట్లాడే అవకా శం వుంటుంది.అసలు మహిళా పోలీసు స్టేషన్లలో యువ ఎస్సై, సిఐలను నియమి స్తే యువతులకు న్యాయం జరుగు తుం దా? ఈ మాత్రం అవగాహన లేకుండానే పోలీసు వ్యవస్థ సాగుతుందా?

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999